

యుగ ఋషి జన్మశతాబ్ది

యుగ ఋషి జన్మశతాబ్ది

వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ట
పండిత శ్రీరామశర్మ ఆచార్య
జన్మశతాబ్ది

(Yug Rishi Ki Janmasatabdi Unki Garima Ke Anurup Manayem)



సంకలనం :

యుగ నిర్మాణ యోజన : మథుర

తెలుగు అనువాదం :

శ్రీ డి.వి.ఎస్.బి. విశ్వనాథ్

వెల : రూ. 10/- ప్రతులు : 3,000

Book Name : Yug Rishi Janma Shatabdi

Language : Telugu

Book Code : TL0225

Author by : Sankalanam
Yug Nirman Yojana, Mathura

Translated by : Sri D.V.N.B. Viswanath, Guntur

Edition & Copies : First Edition, 3000

Month & Year : December, 2010

Price : Rs. 10.00

Publishers : Shri Vedamata Gayatri Trust - Hyderabad

Zonal Office : Gayatri Chetna Kendra
H.No. 5-283, Near Aswini House
Bharat Nagar Bus Stand, H.P. Road
Moosapet, Hyderabad - 500 018
E-mail : gckhyderabad@gmail.com
Ph : 040-23700722, 99491 11175,
Fax : 040-23703430

A. P. Centres :
Gayatri Shakti Peeth, Narakoduru - 0863-2534440, 95428 16999
Yug Shakti Gayatri Kendra, Vijayawada-0866-6616570, 93948 63262
Yug Shakti Gayatri Kendra, Vizag - 99491 73022, 94901 32923
Gayatri Pragya Peeth, Goshamahal, Hyd. - 040-24617643, 93930 02165
Gayatri Pragya Peeth - Kamareddy 95502 85789, 80089 50908

Head Office : Shantikunj, Haridwar, Uttarakhand - 249 411
Ph. : 01334-260602, 260403,
Fax : 01334-260866
E-mail : south@awgp.org
Website : www.awgp.org www.dsvv.org

విషయసూచిక

యుగ ఋషి జన్మశతాబ్ది

సంకలనం : యుగనిర్మాణ యోజన : మధుర

ఒక మహాపురుషుని జయంతిని నిర్వహించుట మరియు ఆయన కార్యక్రమాలను ఏర్పాటు చేయుట వెనుక ఒక గొప్ప సంకల్పం మరియు ఒక ఉన్నత లక్ష్యము దాగి ఉంటాయి. దీని కొరకై మనము ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలను, చేసిన ప్రయత్నాలను, వాని ఫలితాలను సమీక్షించుకొనాలి. లక్ష్యసాధనలో దారి తప్పినామేమోనని సమీక్షించుకొని, లక్ష్యసాధన మార్గములో పయనించాలి. దీనికి అనుగుణంగా సరియైన భవిష్య ప్రణాళికను తయారుచేసికొని పకడ్బందీగా నిర్వహించాలనెడి ధృఢ సంకల్పాన్ని తీసికోవాలి.

ఇట్టి మహత్వ పూర్వకమైన కార్యాచరణలో వివిధ సమయములలో అనగా 25వ సంవత్సరములో రజత జయంతి, 50వ సంవత్సరంలో స్వర్ణ జయంతి, 75వ సంవత్సరంలో వజ్ర జయంతి, నూరవ సంవత్సరంలో శతాబ్దిజయంతి నిర్వహించుట అనవాయితీ. మరో విధముగా ఈ ఉత్సవాలను ప్రతి సంవత్సరము వార్షికోత్సవ రూపములో కూడా చేపట్టెదరు. ఈ ఉత్సవాలు ప్రజలలో ఆనందోత్సాహాలను నింపుటతో పాటు, సమాజ కల్యాణాన్ని ఒనగూర్చేలా జరుపబడాలి. సామాన్య ప్రజలకు కూడా ఈ కార్యక్రమాల లక్ష్యం పట్ల అవగాహన కల్గించేలా ఈ ఉత్సవాలు జరపాలి. మన యొక్క వ్యక్తిగత సాహసం, పౌరుషం, పరాక్రమం ఈ ఉత్సవాల నిర్వహణలో ప్రస్ఫుటం కావాలి. అదేవిధముగా యుగపురుషుని జన్మశతాబ్ది నిబద్ధతతో జరుపు కొనుటకు మనమంతా ఆత్మ నిర్మాణముతో, ఆత్మ ప్రగతి కొరకు ప్రయత్నించాలి. అట్లే మన ప్రయత్నాలు, రామబాణంలా లక్ష్యం వైపు

తీవ్రవేగంతో సరాసరి దూసుకుపోవాలి. కావున ఈ పనిని విసుగుతోనూ, సోమరితనంతో అశ్రద్ధగా, మొక్కుబడిగా చేస్తే కుదరదు.

పరమ పూజ్య గురుదేవులు సమాజమెదుర్కొనుచున్న పెద్ద సమస్యలను పరిష్కరించుటకై స్వయంగా నడుంబిగించిరి. వాతావరణ కాలుష్యం, విశ్వవాతావరణాన్ని సర్వనాశనం కలిగించే యుద్ధోన్మాదం వంటి భయంకరమైన పరిస్థితులనదుపు చేయుటకు సంకల్పించిరి. మానవాళి ఆలోచనలు, ప్రవర్తన పతనోన్ముఖ దిశలోనున్నాయి. వీటన్నింటి మూలంగా మానవాళి భవిష్యత్తు అంధకారమయం అగుటలో సందేహం లేదు. ఇట్టి ప్రవాహాన్ని దారిమళ్లించి, వెనుకకు త్రిప్పి, సరియైన మార్గంలో పయనింపజేయుట సామాన్యమైన విషయం కాదు. ఇది అసామాన్య సంకల్పం. 650 కోట్లమంది మనుషుల ప్రకృతిని చీకటి నుండి వెలుగులోనికి మరలించుట సామాన్యమైన పనికాదు. దీనిని అసామాన్యులైన వ్యక్తులు వారి ఉన్నత వ్యక్తిత్వాలతో చేసెడిది. అసామాన్య కృషితో మాత్రమే సఫలం కాగలదు. ఇటువంటి పనిని చేపట్టుటకు గాండీవధారులైన అర్జునులు కావాలి. విస్తరించియున్న అంధకారాన్ని తొలగించుటకు సూర్య భగవానుని ప్రకాశవారసులే సమర్థులు. ఇట్టి మహాత్కార్యాన్ని నెరవేర్చుటకు తమ యొక్క శక్తి యుక్తులను పణంగాపెట్టాలి.

ఇప్పుడు మనందరి ఉన్నతి కోసం ఒక మహత్వ పూర్ణమైన పురుషార్థ శక్తి ఉప్పొంగుచున్నది. మనమంతా ఆయన దివ్యపురుషార్థంతో ప్రభావితంజెంది ఆయన భావనాత్మక స్థాయిలో, ఆయనతో కలిసిపోయిన అనుభవాన్ని పొందుతున్నాం. ఆయన కోసం ఎంతో కొంత చేయాలనెడి తపనతోనున్నాం. ఆయన నుండి కొంత విశిష్టతను కూడా పొందాలని

కోరుకొనుచున్నాం. మన ఈ కోరికలు సఫలం కావాలంటే, ఆయన పట్ల, కార్యక్రమాల పట్ల, మన కృషి, సమర్పణ తగినంత ఉత్కృష్టంగా, విస్తారంగా ఏర్పడాలి.

ఆయన జీవితకాలమంతా తన జీవన లక్ష్యాన్ని విభిన్నరీతులలో వివరించుటకు ప్రయత్నం చేశారు. ఎవరైనా వచ్చి మీదర్శనం చేసుకోవాలని కోరుకుంటున్నామంటే ఆయన ఇట్లనేవారు – "మిత్రమా! నా శారీరక దర్శనం వల్ల మీకు కల్గెడి ప్రయోజన మేమిటి? నా జీవన దర్శనం మాత్రమే మీకు నిజమైన లబ్ధిని చేకూర్చగలదు. మహాత్మగాంధీ, శ్రీరామకృష్ణ పరమహంసలను దర్శించుటకు లక్షలాదిమంది తరలివెళ్ళెడివారు. కాని ఆ మహనీయుల పేర్లలో, శరీరాలలో, పనులలో, సక్రియంగా, నిబిడీకృతమైయున్న వారి నిజజీవనవిధాన దర్శన లాభాన్ని చాలా కొద్దిమంది మాత్రమే పొందగలిగిరి. ఆ విధముగా లాభాన్ని పొందినవారు మాత్రమే ఆ మహాపురుషుల జీవన విధానాన్ని తమ జీవితాలలో ధారణ చేసి కొనగల్గిరి.

ఇష్టదేవత, గురువు, ఋషి, సంత్‌మున్నగు మహనీయుల వ్యక్తిత్వాలు బహుముఖవ్యాపకంగా, విస్తృతంగా ఉంటాయి. అందువలన వీరిని గుర్తుపెట్టుకొనుటకై కొన్ని ప్రతీకలను ఉపయోగించుట తప్పనిసరి. వారి కొరకు నిర్ధారింపబడిన నామ సంబోధన మరియు వారి స్వరూపం అనెడి రెండు మాధ్యమముల సాయంతో, వారి వ్యక్తిత్వాలను మన మస్తిష్కాలలో భద్రపర్చుకొంటాం. వీరి పట్ల మన సంకల్పాలను, నిశ్చయాలను ఉత్కృష్టం, లేక బలోపేతం, చేయుటకు కొన్ని సార్థకమైన సంబోధనలను, లేక శాశ్వత స్వరూపాలను, ఎంపిక చేసికొనుట, తప్పనిసరి. ఇప్పుడు యుగమహర్షి, పండిత శ్రీరామశర్మ ఆచార్య, గురుదేవుల పరముగా ఆలోచించినచో –

సార్థకమైన సంబోధన : సంబోధన రెండు రకాలుగా జరుగుతుంది.

1. నామవాచక సంబోధన – శ్రీరామశర్మ ఆచార్య
2. భావవాచక లేక గుణవాచక సంబోధన : యుగమహర్షి, వేదమూర్తి తపోనిష్ఠ, ప్రఖర ప్రజ్ఞావంతుడు మున్నగునవి.

యుగమహర్షిని అలరింప చేయుటకు (సంతుష్టుని) రెండు పద్ధతులు: (1) యుగమహర్షి చెప్పిన విధముగా పూర్తి సమర్పణాభావంతో ఆయన అడుగు జాడలలో ఎవరికి వారు నడచుట. (2) యుగమహర్షి లక్ష్యాన్ని నెరవేర్చుటకు మన వ్యక్తిగత సంకల్పాలతో పాటు ప్రజలందరి సంకల్పాలను కూడా ఉత్కృష్టంగా విస్తృత స్థాయిలో తయారుచేయుట.

మనం వేదమూర్తితో ముడిపడి ఉన్నాం. మనలోని జ్ఞానం యొక్క స్థాయిని పెంచుకుంటూ ముందుకు సాగాలి. ఆయన మన ఉజ్జ్వల భవిష్యత్తుకొరకై ఎట్టి దివ్యజ్ఞాన ప్రవాహాన్ని ప్రవహింపజేసిరో, అట్టి దానిని దేవదూతలవలె, సత్ప్రవర్తనా శీలురమై మన సంపర్కంలోనికి వచ్చిన ప్రతి యొక్కరి వద్దకు అవసరమైన మేరకు తీసుకుపోగల సమర్థతను పెంపొందించుకోవాలి.

మనం తపోనిష్ఠులైన శ్రీరామ శర్మ గురుదేవులతో కలిసిఉన్నాం. ఆయన, తన ప్రచండమైన తపస్సుతో యుగ ప్రవాహాన్ని ఉజ్జ్వల భవిష్యత్తు వంకకు మరల్చే ప్రయత్నం చేశారు. కావున మనం కూడా ఆ తపశ్శక్తిని ధారణ చేసికొని మన శీల ప్రవృత్తులను శ్రేష్ఠతరం చేసుకోవాలి.

మనం యుగ మహర్షితో కలిసి ఉన్నాం. ఆయన మన వికాసం కొరకు ఒక బీజ సూత్రాన్ని తయారు చేసిరి. ఆ బీజం అంకురించి ఫలించుటకు తగిన ఋతువు వంటి సూక్ష్మ ప్రవాహాన్ని ఉత్పన్నం చేశారు. మనం ఆ

జీవన సూత్రబీజాలను మన మనోభూమిలో నాటుకోవాలి. అట్లు నాటుకొనిన బీజాలను అంకురింప జేసికొని, వికసింప జేసికొనుటకు మనకు గల జ్ఞాన, ప్రతిభ, సంపద, సమయదానాలనెడి సంపదలలో కొంతభాగాన్ని ఎరువు, నీరు, రూపములలో అందించాలి.

ఈ విధమైన సంకల్పాలు ఎవరి అంతరంగాలలో ప్రతిష్ఠితమవుతాయో వారిలోపల యుగసాధన, యుగశిల్పుల, ప్రజ్ఞా పుత్రులకనుగుణమైన ప్రేరణలు ఉప్పొంగుతాయి. వారి సాధనల స్వరూపం, కర్మకాండ, చిహ్నపూజల స్థాయిని మించి, ఉన్నత స్థితికి చేరి, ఆత్మ శోధన, ఆత్మ నిర్మాణం, ఆత్మ వికాసం మెట్లెక్కుతూ మహా మానవుల సౌభాగ్య సంపన్నుల యొక్క ఉన్నత స్థాయికి చేరును.

శాశ్వత రూపం : మహనీయులను జ్ఞప్తి యందుంచుకొనుటకై రెండు ప్రతీక మాధ్యమముల గురించి ఇంతకు పూర్వం మనం చర్చించుకున్నాం. ప్రతీకలలో సంభోధనతో పాటు రూపానికి కూడా మహత్వం ఉన్నది. అందులకై ఒక శాశ్వత స్వరూపాన్ని పూజ్య గురుదేవుల పట్ల మనం ఏర్పరచుకోవాలి. దీనికై అశాశ్వతములైన, వారి శరీరాన్ని, లేక చిత్రాన్ని, శాశ్వత స్వరూపాలుగా స్వీకరింపజాలము. అదియును గాక, నిరంతర పరివర్తనతో కూడిన, వారి శరీరము, తద్వారా రూపాలు శాశ్వత స్వరూపాలుగా స్వీకరించుట కనర్హమైనవి. అందువలన పూజ్యగురుదేవులు తనను విరాట్ శక్తి స్వరూపంలో దర్శించమని ఆదేశించిరి. ఈ ప్రతీకలు లేక జ్ఞాపికల మాధ్యమంతో మన సంకల్పాలు, ఉత్కృష్టంగా తయారు కాగలవు.

అఖండ జ్యోతి: పూజ్యగురుదేవులు తాను సాధన చేసిన స్థలంలో అఖండ జ్యోతిని వెలిగించారు. దేవసంస్కృతి వల్లనే భారతదేశం దేవ భూమిగా,

జగద్గురువుగా గౌరవాన్ని పొందింది. గురుదేవులు స్వయంగా ఋషుల సనాతన చేతనా ప్రవాహాన్ని, శక్తిని, అనుభవిస్తూ ఉండేవారు. అందువల్ల ఆయన తన జీవిత చరిత్రకు "హమారీవసీయత్ విరాసత్" అనగా "మా వీలునామా మా వారసత్వం" అని నామకరణం చేసుకున్నారు. ఆయన సాధన జన్మ జన్మాంతరాలనుండి అఖండ జ్యోతి రీతిలో నిరంతరం వెలుగుతూనే ఉంది.

సజల శ్రద్ధ - ప్రఖర ప్రజ్ఞ : తన ప్రియ బాంధవుల పట్ల శ్రద్ధా-స్మృతుల జ్ఞాపకార్థం ఒక దృశ్య ప్రతీకను నిలుపుకోవాలనేది మనిషి స్వభావం. పూజ్యగురుదేవులు పరిజనుల ఈ కోరికను, భావనను గౌరవించారు. కాని, తన ప్రతీకను వ్యక్తిత్వ ఈశ్వర విగ్రహం రూపంలో స్థాపించబడుటకు నిరాకరించారు. దాని స్థానంలో సనాతన, శాశ్వత సిద్ధాంతాల రూపంలో, ప్రతీకలను స్థాపించాలని నిర్దేశించిరి.

ఆయన మహర్షి స్వరూపులు- తీర్థరూపులు. ప్రజ్ఞ యొక్క ప్రఖరిత (తీక్షణత) శ్రద్ధ యొక్క సజలత (ఆర్ద్రత)ల సమన్వయ పరచిన వ్యక్తి ఋషితుల్యుడుగా మారును. ఈ విధముగా రూపొందింపబడిన ప్రతీక, అత్యంత శ్రేష్ఠతతో కూడిన ఆయన వ్యక్తిత్వాన్ని, అత్యంత సమర్థవంతంగా ప్రకటింపగలదు.

ఎర్రకాగడా (అరుణజ్యోతి) : గురుదేవుల ఉద్యమంలో ఏ ఒక్క వ్యక్తి విశిష్ట గురువుగా, దీక్షనిచ్చేవానిగా గుర్తింపు పొందలేదు. వారి ప్రతినిధి రూపంలో "లాల్ మశాల్"(ఎర్రకాగడా) ను స్థాపన చేసి నైష్టిక సాధకులకు దీక్ష నిచ్చెడి విధానమునకు అనుమతించిరి- వారు వ్రాసి ఇచ్చిన నిర్దేశ పత్రం "నా అంగ అవయవములతో " అనే దానిలో మీ అందరి సమన్విత శక్తి పేరే ఈ "ఎర్రకాగడా" అని వ్రాసిరి.

ఎర్ర కాగడా ప్రతీకలో మొత్తం ఐదు వస్తువులున్నాయి. అవి:

1. **జన సముదాయం:** యుగనిర్మాణం కొరకు తగిన శ్రేష్ఠమైన ఆలోచనలు, భావనలతో కూడిన అన్ని వర్గాలకు చెందిన కర్మనిష్ఠులైన స్త్రీ పురుషులు.
2. **హస్తం:** ఆ స్త్రీ-పురుషుల సమన్విత శక్తికి ప్రతీక
3. **ఎర్రకాగడా:** సృజన సంకల్పానికి రూపం
4. **జ్వాల:** శక్తి రూపంలో నున్న సృజన సామర్థ్యం, ఉత్సాహం.
5. **తేజోవలయం:** పరమాత్మ సంరక్షణ, సమర్థనకు ప్రతీక

యుగమహర్షి వ్యక్తిత్వంలో కూడా ఈ ఐదు అంగాలూ ఉన్నాయి. అందరి సమన్విత శక్తి రూపంలోనే ఆయన, తనను తాను పరిచయం చేసుకునేవారు. యుగనిర్మాణ ఈశ్వరీయ ప్రణాళికకు, విగ్రహారూపాన్నిచ్చే సంకల్పం, తపోసామర్థ్యం, ఆయన వ్యక్తిత్వాన్ని తెలియజేస్తాయి. ఈశ్వరీయ దివ్యానుగ్రహ దృశ్యం ప్రతీక రూపంలో ఎర్రకాగడాను సార్థకమైన, శాశ్వతమైన ప్రతీకగా చెప్పుకొనుట సర్వదా ఉచితం.

హీరక్ (వజ్ర) జయంతి తరువాత, జన్మ శతాబ్ది వస్తుంది. అది మన దరిదాపులలోనే ఉన్నది. దాన్ని, మన పద్ధతిలో మనం, ఉత్సవ రూపంలో గ్రహించాలి. ఇందులో తప్పు లేదు. కాని, మన ఉత్సాహంలో ఆయన అభిలాష, ఆయన ప్రసన్నతలకు ఆధార భూతమైన సూత్రాలను మరచుట ఉచితం కాదు. ఆయన తన జీవితాన్ని గురుసత్తాకు సంపూర్ణ సమర్పణ గావించిరి. అందువల్లనే పూజ్య వరులు తన ఇష్టాయిష్టాలను, సుఖసౌఖ్యాలను, ప్రాణాలను పణంగా పెట్టి గురు సత్తాపనిని చేపట్టారు. అదేరీతిలో మనం కూడా గురుదేవుల పట్ల మన సమర్పణను చాటుకోవాలి.

శ్రద్ధాంజలి మూల్యాంకనం (వెలకట్టుట) :

పూజ్య గురుదేవులు, ఏ రీతిలో తన సాహసం, కౌశలాలను, ఉపయోగించి, కఠినతరమైన తన గురుసత్తా నిర్దేశాను సారముగా నడచి, వారి కృపకు పాత్రులై సఫలము నొందిరో, అదే రీతిలో, మనం కూడా కృషి చేస్తూ, గురుదేవుల కృపకు పాత్రులం కావాలి. మన శక్తి సామర్థ్యాలు తక్కువైనా, సదాశయం, విశ్వసనీయతలలో, తక్కువకారాదు. అట్లే జన్మ శతాబ్ది సందర్భంగా, గురుదేవుల పట్ల మనం చూపెడి శ్రద్ధాంజలిని ఈ రీతిలో వెలకట్టాలి. పూజ్య గురుదేవుల పని చేయుటలో ఎవరు ఎన్ని అడుగులు ముందుకువేసినది, ప్రయత్నించినది, ఎంతటి ఆదర్శాలను నెలకొల్పినది, ఎందరిని ప్రభావితం గావించి, అనుసరింపచేసినది, మున్నగువానిని, పరిగణలోనికి తీసుకుని, మన శ్రద్ధాంజలి కృషిని వెలకట్టాలి. అప్పుడు మనకు ఆత్మిక తృప్తి, తుష్టి, శాంతి లభించి చెప్పుకో తగినంత విభూతి అడగకుండానే లభిస్తాయి.

గౌరవం, బాధ్యత అనుభవించాలి :

మనం ఆయన వారసులంగా, తగిన గౌరవాన్ని పొందుతూ, ఈ మహత్వపూర్ణ సమయంలో, మన బాధ్యతను నిర్వర్తించుటకు మన ప్రాణాల్ని పణంగా పెట్టి కృషి చేయాలి. మనకు పరిచయ మున్న స్త్రీ పురుషులందరినీ, ఈ యుగనిర్మాణం యొక్క మహత్వంను తెలుసుకొని, దానిలో పాలు పంచుకొని, తమ వంతు కర్తవ్యాలను నిర్వర్తించేలా చేయాలి. సమయదానమిచ్చెడివారి సంఖ్య బాగా పెంచాలి. దేశ విదేశాల లోని వారితో కూడా సంపర్కం పెంచుకోవాలి.

ఇప్పుడు మన సాధన స్థాయి కూడా పెరగాలి. మనలమనం ఉత్సాహంతో

నింపుకొనుచూ, బాధ్యతల నిర్వర్తిస్తూ, మన సామర్థ్యాన్ని, కౌశలాన్ని పెంచుకొనుట తప్పనిసరి. దీనికై శతాబ్ది చివరి వరకు, సృజన సాధనా మహాపురశ్చరణ నడిపించే బాధ్యత స్వీకరించాలి. దీనికై అంతర్గతంగా మనమెంతో చేయాలి.

యుగమహర్షి కోరినట్లు ప్రజ్ఞా పరిజనుల సంఖ్య రెండు కోట్లు సాధన కార్యకర్తలు, రెండు లక్షల మంది ప్రజ్ఞా పుత్రుల శ్రేణిలో అగ్ర దూతలైన సమయదాతల సంఖ్యకూ చేరుకోవాలి. మనం కూడా, స్వయంగా, ఏదో ఒక వర్గంలో సంపూర్ణమైన ప్రామాణికతతో చేరాలి. దీనికై మన ప్రభాత, సంపర్కక్షేత్రంలో జాగృతిని పెంచుకోవాలి.

మన ప్రభాత క్షేత్రంలోని ప్రజ్ఞా సంస్థలు, ప్రజ్ఞా పీఠాలకు సంబంధించిన పరిజనులే గాక అన్ని వర్గాలలోని వివేక వంతులైన భావనా శీలురను కూడా చేర్చుకోవాలి.

యుగమహర్షి యుగాంతరకార స్వరూపాన్ని స్వయంగా తెలుసుకుని, ప్రజలందరూ అర్థం చేసుకునేటట్లు చేయగలిగే సామార్థ్యాన్ని పెంపొందించుకోవాలి.

దేశంలోని అన్ని ప్రాంతాలు, సమాజంలోని అన్ని వర్గాలూ, అన్ని సంప్రదాయాలూ, అన్ని సామాజిక వ్యవస్థలూ యుగమహర్షి యుగ నిర్మాణ యోజనల ప్రభావం తెలుసుకునేలా ప్రచారం చేపట్టాలి. వారు దీనిలో చేరేలా చేయాలి. వారిని వారి వర్గహితార్థమై ఈశ్వరీయ నవసృజన ఉద్యమంలో, సజీవమైన భాగస్తులు కావటానికి ప్రేరేపించాలి. వారి సహకారాన్ని స్వీకరించి లేదా ప్రేరేపించి వివిధ నిర్మాణాత్మక ఉద్యమాలలో గతిశీలురను చేయాలి.

ఒక ఉత్సవరూపంగా జన్మ శతాబ్ది సమరోహం చేపట్టుట. బాల్యచేష్ట క్రిందికి వస్తుంది. దీనికి ఋషి యుగ్మము బాహ్య సంతుష్టినొందవచ్చును. కాని యుగనిర్మాణ దిశగా ఏ కొద్దిపాటి బాధ్యతను నిజాయితీగా స్వీకరించిన అనగా తనువు, మనసు, ధనము పణంగా పెట్టిన అట్టివారు గురుదేవుల అంతరిక దృష్టిలో మిక్కిలి ప్రియమైనవారుగా, గుర్తింపునొందెదరు.

యుగ మహర్షి వాస్తవ పరిచయం :

శతాబ్ది ఉత్సవం నిర్వహిద్దామని ప్రజలతో మనం చెప్పినప్పుడు ఎవరి శతాబ్ది అని వారడుగుతారు. యుగ మహర్షి శతాబ్ది, భావవిప్లవ విచార క్రాంతికారుని శతాబ్ది అని మనం జవాబు చెప్పాలి. గుర్తుంచుకోండి, పూజ్య గురుదేవులు, తన తపస్సులో కొంత అంశఇచ్చి లోకుల దుఃఖాన్ని పంచుకొని, వారికి సుఖాన్ని కూడా పంచారు. ఇది ఆయన స్వభావం మాత్రమే, కాని జీవిత లక్ష్యం కాదు. అట్లే శ్రీరాముడు స్వభావరీత్యా అయోధ్య మొదలు అరణ్యం వరకు తన సాన్నిధ్య సంపర్కాలు పొందిన వారితో సుఖదుఃఖాలను పంచుకున్నాడు. కాని రాముని జీవిత లక్ష్యం రావణుని దుండగాలను నివారించుట, ఆత్మ శాసన వ్యవస్థతో రామరాజ్య స్థాపన చేయుట. అదే విధముగా యుగమహర్షి తన సాధు సత్పురుష స్వభావంతో, ఏది చేసినా అది ఒక చమత్కారంగానే మనం భావించాలి. కాని అది ఆయన జీవనలక్ష్యం కాదు. ఆయన జీవన లక్ష్యం "యుగము యొక్క వినాశకర పరిస్థితులు మార్చుట, ఉజ్జ్వల భవిష్యత్తుకు కావలసిన వ్యక్తిత్వాలను తీర్చిదిద్దుట." అందువలన తాను చమత్కారాలు చేసెడి సిద్ధ పురుషుడను కానని, తన పరిజనులతో చెప్పెడివారు, లేనిచో స్వార్థపరులు ఆయన వెంట పడి వరాలివ్వమని వేధించుకుతినేవారు.

ఆయన స్వయంగా ఇట్లు వ్రాశారు. "మా గురువు గారు సిద్ధపురుషుడని, మహాత్ముడని, వరాలు ఇస్తారనీ, ఎవరితోను మీరు చెప్పవద్దు. కాని యుగమహర్షిఅని చెప్పండి. ఆయన కడుపులో నుండి విప్లవ జ్వాల వెలువడుతుందని చెప్పండి. కన్నుల నుండి నిప్పులు కురుస్తాయని చెప్పండి. "గురువుగారిని మీరు ఆ విధంగా పరిచయం చేయండి."

ఇది సులభమైన పని కాదు. చమత్కారబాబాగా, చాటింపుచేయుట, నిజాలు అబద్ధాలు కలిపి ఎట్టి వాచాలుడైన చెప్పగలడు. కాని యుగ శిల్పులుగా మీరు నిజాయితీతో మనో వాక్కాయ కర్మల సాక్షిగా పని చేయాలి. దీనికి నిబద్ధతతో కూడిన ఉత్సాహవంతులు తమ నిజాయితీని పెంపొందించు కోవాలి. అప్పుడే మనం, గురుదేవులను యుగమహర్షిగా పరిచయం చేయగలం.

యుగమహర్షి యుగాంతంలో చేసే ప్రయత్నం :

వ్యక్తుల దుఃఖాలకు, కష్టాలకు సాంత్వన కలిగించి, వారికి సుఖ-సంపదలనందించుట సంత్‌లు, మహామానవులు ఎల్లప్పుడు చేసేపని. ఇప్పుడు కూడా వారు అదేచేస్తున్నారు. కాని యుగాంతరకారీ పురుషార్థం పనిని మాత్రం, మహర్షి స్థాయిలోనున్న మహాత్ములు మాత్రమే చేయగలరు. యుగమహర్షి జీవితంలో ముఖ్యమైన లక్ష్యాలలో ఇవి కూడా ఉన్నాయి.

1. వేలాది సంవత్సరాలుగా కట్టడి చేయబడిన గాయత్రీ సాధనకు, బంధవిముక్తి కలిగించి, దేశ వ్యాప్తం, విశ్వవాప్తం మరియు సర్వసులభం గావించుట.

2. దాదాపు కనుమరుగై, వికృతరూపములో నామ మాత్రంగా మిగిలియున్న యజ్ఞీయ పరంపరను సంస్కరించి, పునర్జీవింప చేయుట.

3. అధ్యాత్మిక పేరుతో గారడీలు చేయుట వంటి భ్రమలను పోగొట్టి, పదార్థ విజ్ఞానం, విచార విజ్ఞానం మాదిరిగా ఆధ్యాత్మిక విజ్ఞానానికి వైజ్ఞానికతను జోడించి, స్వయానా తన జీవితంలో ఆచరించిచూపుట.

4. కాల ప్రవాహములో, సంస్కారవిహీనమైన దేవ సంస్కృతి పరంపరను తిరిగి సంస్కరించి, పవిత్రత చేకూర్చి సర్వులకు ఆచరణయోగ్యం గావించుట.

5. శరవేగముతో కూడిన భౌతిక వైజ్ఞానిక ప్రగతితో వాతావరణ కాలుష్యం దినదినాభివృద్ధి చెందుచూ, విశ్వ వినాశనానికి దారి తీయుట గాంచి, భయపడుచున్న మానవాళికి ఊరటకల్పించి, దాని నివారణకై కృషిని ప్రారంభించుట.

6. పొంచియున్న మూడవ ప్రపంచ యుద్ధ వాతావరణాన్ని సమూలంగా మార్చి, శాశ్వత విశ్వశాంతిని పాదుకొల్పెడి దిశగా ఆధ్యాత్మిక శక్తి సాయంతో విశ్వసించదగిన రీతిలో అడుగులు ముందుకు వేయుట.

7. అహంకార, స్వార్థములతో మదాందులై, పతనదిశలో నున్న మానవాళి యొక్క మస్తిష్కములలో మార్పుద్వారా, వారిని సదాలోచనలతో, సదాచారములతో, సన్మార్గం వైపు పయనింపచేయుట, వారికి ఉజ్జ్వల భవిష్యత్తు ఉన్నదని ప్రకటించుట.

వినాశం జరగబోతున్నదనే అభిప్రాయాన్ని పోగొట్టి, మనిషిలో దేవత్వం ఉదయింపచేసి, భూమిపై స్వర్గావతరణ జరుగనున్నదనెడి విశ్వాసాన్ని మనుష్యుల హృదయాలలో పాదుకొల్పిరి. కావున పైనుదహరించిన పూజ్య గురుదేవుల పనుల పట్ల సంపూర్ణ విశ్వాసమున్న స్త్రీ-పురుషులందరూ,

ప్రజలందరికీ వీని లాభాలను, ప్రజల బాధ్యతలను తెలియ చెప్పాలి. గురుదేవుల యుగనిర్మాణ కార్యక్రమంలో క్రియాశీలక పాత్రను పోషించెడి రీతిలో ప్రజలను ప్రేరేపించుటయే యుగమహర్షి జన్మ శతాబ్దికి మనమర్పించెడి సార్థకమైన శ్రద్ధాంజలి.

యుగమహర్షితో భావనాత్మక స్థాయిలో ముడిపడండి.

ప్రస్తుత పంక్తులలో యుగ మహర్షికి ఎవరు ప్రియమైన పరిజనులో చెప్పారు. ఆ ఆలోచనలనే మనం ఆయన ఆదేశాలుగా మన్నించి తదను గుణంగా కృషి చేయాలి.

"ఆధ్యాత్మను మేము సదా ఔదార్యం, సేవ, పరమార్థాల గీటురాయి మీదనే గీచి నిర్ధారించాం. స్వార్థ పరులను నకిలీ (కల్తీ)గా, పరమార్థ పరులను నిఖారసుగా అంగీకరించాం. అటువంటి నిఖారసయిన వ్యక్తుల కొరకు అన్వేషించాం. వారు మా చేతిలో పట్టుకున్న అరుణ జ్యోతి (ఎర్రకాగడా) ని, వెలుగుతుండే విధంగా తమ చేతిలోనికి తీసుకుని మా భుజాల మీద ఉన్న బరువు, బాధ్యతలను తగ్గించి వారి భుజాలకెత్తుకునే వారై ఉండాలి. వారే మా వారసులు. వారే మా ప్రతినిధులు. ఈ ఎంపికలో మాతో కలిసే వారు ఈ వ్యవస్థ వెలుగును, ప్రవాహాన్ని ముందుకు తీసుకుపోవటానికి నిరంతరం కృషి చేస్తారని ఆశిస్తున్నాను. మా ఆశకు కేవలం మాటలు చెప్పటం కాదు. చేతలలో చూపిస్తేనే ఉత్తీర్ణులవుతారు. నిష్ఠ కలిగిన వారే ఇతరుల మనసులను దోచుకోగలుగుతారు. మాకు కూడా ఈ నిష్ఠ కలిగిన పరిజనులే ప్రాణప్రియులవుతారు.

అఖండ జ్యోతి – డిశంబరు, 1964, 51వ పేజీ.

మా అంతఃకరణ, భావనల స్థాయికి చేరుకున్న వారి కోసమే మా ఆలోచనలు, భావనలు ఉప్పొంగుతుంటాయి. భావనాశరీరమే వాస్తవికమైన శరీరం. శరీరం దృష్టిలో మేమెంతో కొంత కావచ్చు గాని భావనాదృష్టిలో అధికులం. మేము శరీరంతో చేసిన మంచి కంటే, మా భావనలను, ఆలోచనలను అనుదానం చేసి, చాలా ఎక్కువ లాభాన్ని కలుగచేశాం. అటువంటి మా అనుదానాన్ని పొందేవారు భావనాత్మక దృష్టిలో మాకు చాలా దగ్గర వారవుతారు. ఎవరికి మా ఆలోచనల పట్ల ప్రేమ ఉన్నదో, ఎవరు మా విచారణ, అంతఃప్రేరణలను తాకగలుగుతారో అటువంటి అభిరుచి ఎవరికున్నదో వారే తత్వతః మా సమీప బంధువులు. వారిని గురించి మేము కొంచెం ఎక్కువ ఆలోచిస్తాం. వారి కోసం కొంచె ఎక్కువగా చేస్తాం.

అఖండ జ్యోతి – జులై, 1966, 42వ పేజీ.

నా శరీరాన్ని కాదు, మా ఆలోచనలను ప్రేమించండి. స్వాధ్యాయ శీలురు కండి. మనన చింతనలు చేయండి. మీ భావనాత్మక స్థాయిని ఉన్నతం చేసుకోండి. ఉత్తమ మానవ నిర్మాణం చేసి భారతీయ సమాజాన్ని దేవ సమాజం రూపంలో పరిణతినొందించి మా లక్ష్యాన్ని నెరవేర్చండి.

అఖండ జ్యోతి అక్టోబరు 1966, పేజీలు 45,46.

గంటల తరబడి ఆవలిస్తూ కూర్చుంటే సమయం వృథా అవుతుంది. నిద్రపోయే సమయం మించిపోయింది. లేచి కూర్చోవాలి. పక్కమీద అటూ, ఇటూ ఒత్తిగిలుతూ ఆవలిస్తూ కాలాన్ని వృథా చేస్తే ఏమి లాభం? నిద్రలేచిన తరువాత దిగి నిలబడాలి. ఎదురు చూస్తున్న పనులను వెంటనే చేయటంలోనే ఆనందం, ప్రయోజనం ఉన్నాయి. అనవసరంగా మీరు బద్ధకించటం, నిర్లక్ష్యం చేయటం మంచిది కాదు.

అఖండ జ్యోతి – అగష్టు, 1969, 3వ పేజీ.

యుగ మహర్షి వేదన

ఉన్నత తత్వం, ఆదర్శ వాదిత్వం యొక్క గతివిధుల నవలంబించగలగటమనేది ఎటువంటి పరిస్థితులలోనూ నష్టం కలిగించదు. ఈ ప్రక్రియ ఆరోగ్యాన్ని సరిదిద్దుతుంది. దీర్ఘాయుర్దాయాన్నిస్తుంది. దాంపత్య ప్రేమలో భారీగా ఉల్లాసం నింపుతుంది. పిల్లలను సంస్కారవంతులను చేస్తుంది. పైసలకు లోటుండదు. మనోవికారాలు, ఉద్వేగాలతో మగ్గనవసరం లేదు. కీర్తిగలుగుతుంది. సజ్జనులైన నిజమైన మిత్రులు లభిస్తారు. వారితో మైత్రి సురక్షితంగా ఉంటుంది. ఇతరుల సహకారం లభిస్తుంది. ప్రగతి పథం విస్తరణ చెందుతుంది. పరాజయాలు బాధించవు. చిత్తంలో ప్రసన్నత ఉరకలు వేస్తుంది. ఆత్మ సంతోషం లభిస్తుంది. ప్రతి క్షణం ఈశ్వర సాన్నిధ్యమూ, అనుగ్రహం అనుభవించవచ్చు. మరింకెన్నో లెక్కించనలవికాని లాభాలున్నాయి. హాని ఎంత తక్కువంటే మూఢ నమ్మకాలూ, గుడ్డి నమ్మకాలు, చెడుఅలవాట్లను నివారించటానికి చేతులు కడుక్కోవాలి. లోభ మోహాల మంటలు, వాసనాతృష్ణల ఉద్విగ్నత చాలా వరకు తగ్గిపోతాయి. దుర్మార్గం, అహంకారం నశిస్తాయి. ఇంతకంటే పెద్ద ప్రమాదమేమీ లేదు. లాభం ఎంత ఎక్కువంటే సామాన్యమైన వ్యక్తి మహా మానవుల శ్రేణికి ఎదిగిపోతాడు. వ్యక్తిత్వం సర్వుల శిరోధార్యమవుతుంది.

ఇంతటి గొప్ప విషయాన్ని అక్షర సత్యమైన తత్వాన్ని నేను పరిజనులకు వివరిస్తుంటే వారు అర్థం చేసుకోగలిగితే వారు చెప్పుకుంటున్న ఆధ్యాత్మికత, పూజాపారాయణలు, కథలు గాథల వరకూ మాత్రమే పరిమితమై ఉండలేదు. వారి జీవిత విధానంలో కూడా స్థానం లభిస్తుంది. వాటి రూపమే సంపూర్ణంగా మారిపోతుంది. ఇప్పటి మాదిరి ఉండదు. వారికి కావలసినంతగా సుఖ,

సంతోషాలు లభిస్తాయి. వారి వ్యక్తిత్వం వల్ల సమాజానికి కూడా భారీగా ప్రకాశం, బలం లభిస్తాయి.

అఖండ జ్యోతి – అగష్టు, 1969, 38,39వ పేజీ.

ఏ రోజున వ్యక్తి అంతరంగం, మానవజీవిత లక్ష్యం, పొట్టనింపుకోవటం, పిల్లల్ని కనటం వరకూ పరిమితం కాదో, ఆ రోజున వారికి ప్రగతి ప్రారంభమవుతుంది. సుర దుర్లభమైన మానవ జన్మను భగవంతుడు ఎందుకు ప్రసాదించారో, ఎంతటి మహత్కార్యాలను చేయాలో తెలిసికొని కొంచె ధైర్యం చేసి, తన స్వతంత్రమైన వివేకాన్ని జాగృతం చేసుకుని, దాని సహాయంతో ఎవరైనా తన ఆలోచనలను, ఆచరణను మార్చుకోవటంలో సమర్థుడవుతాడో, అతడు చరిత్రలో మహాపురుషుడుగా నిలవగులుగుతాడు. ఈ చిన్న విషయాన్ని, శ్రద్ధగా గ్రహించి శిరసావహిస్తే, అతి బలహీనుడుగా కనిపించే, సామాన్యుడు కూడా, తమ రీతి, నీతులను అమూలాగ్రంగా మార్చుకోగలుగుతాడు. నేల మీద నడిచే వాడు కాస్తా నింగికెగురుతాడు. సంస్కార వంతులయిన వారికి ఈ ఆత్మ పరివర్తన అతి సులభంగా జరుగుతుంది. ఒక్క చిన్న దెబ్బ తగిల్తేనే అది వాని ప్రవర్తనలో ఆశ్చర్యజనకమైన పరివర్తనను కలిగిస్తుంది.

అఖండ జ్యోతి – నవంబరు, 1968, 63వ పేజి.

సజ్జనులను సంఘటితం చేయాలి.

ప్రబుద్ధులైన పరిజనులలో ప్రతి యొక్కరూ, తమ సహచరులలో ఉల్లాసాన్ని, ఉత్సాహాన్నీ పెంపొందించాలి. అందువల్ల ఇక్కడ ఉన్న పరిజనులందరూ ఒకరితో మరొకరు కలసి ఉండాలి. సహకారంతో, గాఢమైన సన్నిహితత్వం కలిగి ఉండాలి. బలిష్ఠమైన శృంఖలలో బద్ధులై ఒకరికొకరు ప్రేరణనిస్తూ సంచరించాలి. ఏ ఒక్కరూ కూడా వెనకబడకూడదు. విస్తృతి

చెందుతూ ఇప్పటి సంఖ్య నాలుగురెట్లు కావాలి. గొప్ప సేన తయారవాలి. **ఉత్కృష్ఠతా, శ్రేష్ఠతా ఆధారంగా, గొప్ప సైనికబలం విజయం పొందాలి. మన రణరంగం చాలా పెద్దది. చాలా విశాలమైనది. మొత్తం ప్రపంచమంతా మన కార్యక్షేత్రం. జీవితం అన్ని దిశలలో కూడా వెలుగునీయాలి. ప్రపంచంలో అన్ని సమస్యలనూ పరిష్కరించాలి.** అందువల్ల శక్తిలో కూడా అభివృద్ధి కలగాలి. సంఘ శక్తియే, ఈ యుగంలో అన్నిటి కన్న గొప్ప శక్తిఅని చెప్పనక్కరలేదు. ఇంతటితో మనం సంతృప్తి చెందకూడదు. రణరంగం చాలా విస్తృతమైనది కాబట్టి మన పరివారం కూడా పెద్దదికావాలి.

అఖండ జ్యోతి – నవంబరు, 1968, 65వ పేజీ.

సజ్జనుల వ్యవస్థ యుగ నిర్మాణయోజన లక్ష్యం. అందువల్ల సంఘటితం చేసే ముందు మనం సజ్జనులైన వారి కొరకు అన్వేషించాలి. విచిత్ర స్వభావం అవాంఛనీయమైన గుణ, కర్మ స్వభావాలు కలిగిన వ్యక్తులను చేర్చుకోవటం వల్ల మన వ్యవస్థ (ఆర్గనైజేషన్) కు మహత్వం కొంచెం కూడా లేకపోగా తల్ల క్రిందులైన వికృతులు కూడా ఉత్పన్నమవుతాయి. **దుష్టులను ఏకం చేయటం కూడా పాపమే. అది జరిగితే విధ్వంసం జరుగుతుంది.** ఉపయోగంలేని వాతావరణం ఏర్పడుతుంది. అందువల్ల సంఘటితం చేయటం ప్రారంభం చేసే ముందు సజ్జనతా ప్రధానమైన గుణ, కర్మ, స్వభావాలు కలవారినే, మన దేవ సమాజంలో చేర్చుకునేటందుకు ధ్యాస ఉంచాలి. **ఆసురీ ప్రవృత్తి, ప్రధానంగా గల వారిని ముందుగా సంస్కరించాలి.** వారు సజ్జనులుగా మారిన తర్వాత మిషన్‌లో చేర్చుకోవాలి. ఒక వంక సంస్కరణ కొరకు ప్రయత్నం చేస్తూనే, మరొక వంక సంస్కరింపబడిన వారిని మిషన్‌లో చేర్చుకుంటూ ఉండాలి.

అఖండ జ్యోతి – డిశంబరు, 1963, 54వ పేజీ.

మనకు కావలసినది నాయకులు కాదు స్వయం సేవకులు

సేవా భావం, ఉత్సాహం కలిగిన వారు స్వయం సేవకుల రీతిలో ప్రజాహిత కార్యాలలో సహకరించటానికి ముందుకు సాగాలి. తమసమయాన్నిచ్చి ఇతరులతో కలవాలి. వారికి తగిన ప్రేరణ నీయాలి. **నాయకులు కావాలనుకోవద్దు.** దానివల్ల వ్యవస్థ అభివృద్ధి చెందక పోగా నష్టం కూడా కలుగుతుంది. **కాబట్టి మనం కేవలం స్వయం సేవకులంగానే ఉండాలని కోరుకోవాలి.** ఎవరికైనా ఏదైనా పదవి లభించినా నాయకత్వం లభించినా అప్పుడు తగినట్లుగా పని చేయాలి. సేవ చేయటానికి నిరంతరం కృషి చేస్తుండాలి. భావనాశీలురైన వారు విచారక్రాంతి క్షేత్రం విస్తృతం చేయటానికి నిరంతరం కృషి చేస్తుండాలి.

అఖండ జ్యోతి – డిశంబరు, 1963, 54వ పేజి.

భగవంతుని ప్రణాళిక సఫలం కాకుండా ఉండదు

పరమ పూజ్య గురుదేవులు శరీరాన్ని వదలి వెళ్లిన తర్వాత ఈ **ఉద్యమం శిథిలమవుతుందని గాని ఆగిపోతుందని గాని పొరపాటున కూడా ఎవరూ సందేహించవద్దు.** అటువంటి వారు ఈ ప్రణాళిక ఎవరో ఒక వ్యక్తి తయారుచేసి ఆచరణలో పెట్టారని భ్రమపడవద్దు. **దీని వెనుక విశుద్ధమైన రూపంతో ఈశ్వరేచ్ఛ, ప్రేరణ పని చేస్తున్నాయని తెలుసుకోవాలి.** ఎవరి వెనుక ఈశక్తి పని చేస్తున్నదో వారిని గురించి ఎటువంటి సందేహం వద్దు. వ్యక్తి పరాజయం పొందవచ్చుగాని పరమేశ్వరుని ప్రణాళిక ఎన్నడూ సఫలం కాకుండా ఉండదు. వ్యక్తి కోరిక సగంలోనైనా ఆగిపోవచ్చు. భగవంతుని ఇచ్ఛ సంపూర్ణంగా నెరవేరకపోవటం ఏమిటి? ఇప్పటి వరకూ ఈ ఉద్యమం యొక్క ప్రగతి చూస్తున్న వారందరూ ఇది మన బోటి నగణ్యుల వల్ల జరగుతున్నది కాదనీ,

మనం నిమిత్త మాత్రులమనీ, ఏదో ఒక మహాశక్తి అదృశ్యరూపంలో పని చేస్తున్నదనీ తెలుసుకోగలుగుతారు. బొమ్మలాట చూచేవారందరూ పనినిబొమ్మలే చేస్తున్నాయని భ్రమపడవచ్చు. కాని వస్తుతః ఆకీర్తి వేళ్లతో అటలాడిస్తున్న గారడీ వానికే దక్కాలి.

అఖండ జ్యోతి – నవంబరు, 1970, 57వ పేజీ.

జ్ఞాన తంత్రం ఇప్పుడు ధర్మతంత్రం కావాలి

ఇక ముందు జ్ఞాన తంత్రమే ధర్మతంత్రమవుతుంది. చరిత్ర నిర్మాణం, లోకకల్యాణం ప్రవర్తను ధార్మిక కర్మకాండల స్థానాన్ని తీసుకుంటాయి. అప్పుడు లోకులు **విగ్రహారాధనకు గుళ్లూ గోపురాలు కట్టించటం కంటే గ్రంథాలయాలు విద్యాలయాల వంటి వాటిని నిర్మించటానికి ప్రాధాన్యమిస్తారు.** తీర్థయాత్రలు, సంతర్పణల కోసం ఖర్చు పెట్టే డబ్బును లోక శిక్షణకు భావ భరితమైన సత్ప్రవృత్తుల కొరకు అర్పణ చేస్తారు. జీవన సమస్యలను పరిష్కరించే ప్రేరణాస్పదమైన ప్రవచనాలు, పురాణ కథలు గాథలకు బదులుగా చెప్పుకోవటం జరుగుతుంది. ధర్మం (మతం) తన నిజరూపంలో దర్శనమిస్తుంది. మతం మీద పేరుకున్న కషాయ, కల్మషాలన్నీ తొలగిపోతాయి.

జ్ఞాన తంత్రం వాణీ, లేఖినులకు పరిమితమై ఉండదు. అవి ప్రచారాత్మక, నిర్మాణాత్మక, సంఘర్షణాత్మక కార్యక్రమాలతో పాటు బౌద్ధిక, నైతిక సామాజిక క్రాంతి నిమిత్తం ఉపయోగింపబడతాయి. సాహిత్య, సంగీత, కళల విభిన్న పక్షాలు వివిధ ప్రకారములుగా లోక శిక్షణ యొక్క అత్యున్నత స్థాయి ప్రయోజనాన్ని నెరవేరుస్తాయి. ప్రతిభ గలవారు, సంపద గలవారు, స్వయంగా లాభం పొందటమే గాక సమస్త సమాజాన్నీ సమున్నతం చేయటానికి సమర్పిస్తారు.

అఖండ జ్యోతి – మే, 1972, 35వ పేజీ.

తపస్వీ జీవనం అత్యావశ్యకం

మా ప్రియ పరిజనులను ఆత్మిక ప్రగతిపథంలో మరింత క్రమంగా ముందుకు తేవటం మా లక్ష్యం. ప్రగతి యొక్క మజిలీలు ఎలా ముందుకు ఉన్నతికి చేరుతాయో, అదే విధంగా షరతులు కటువుగా మారిపోతుంటాయి. అందులో మా దోషం ఏమీ లేదు. ఇది అనాదిగా వస్తున్న పరంపరయే. ఒకటి రెండు మాలలు జపం చేసి, హనుమాన్ చాలీసా చదివి, పది ఆహుతులు వేసి, పూజా పురస్కారాలు కొంచెం సేపు చేసి, కర్మకాండను పూర్తి చేయటం వల్ల ఆత్మిక ప్రగతి యొక్క లక్ష్యం అందుతుందనుకుంటే మా పరిజనులకు ఎప్పుడు అధికాధిక కష్ట సాధ్యమైన కార్యక్రమాలను అప్పగించేవారం కాదు. ఎక్కువ ఖరీదైన వస్తువులు చౌక ధరలకు దొరుకుతాయంటే మాకంటే సంతోష పడే వారెవరూ ఉండరు. **చిన్న చిన్న కర్మకాండలతో ఆత్మ జ్ఞానం లభించేటట్లయితే మరి కష్ట సాధ్యమైన తపస్వీజీవనంలో అడుగు పెట్టవలసిన పని ఏమిటి?** మనం సంపూర్ణ విశ్వాసంతో అమూల్యమైన వస్తువులను పొందవలెనంటే ఎక్కువ ధర చెల్లించవలసిందేనన్న విషయం నమ్మాలి. ఆరోగ్యం, విద్య, యశస్సు, ధనం మొదలైన ప్రాపంచిక సంపదలను ఆర్జించటంలో మనుషులు అమితంగా ప్రయత్నం చేస్తారు. సాహసం చూపుతారు. మరి మానవజీవనము యొక్క సర్వోపరి సార్థకత, అన్నిటికన్న గొప్పలాభం పొందటానికి పెద్దగా కష్టపడనవసరం లేదనుకోవటం పరమ మూర్ఖత్వం, చౌక బారైన కర్మకాండలు చేస్తూ స్వర్గం, ముక్తి, ఆత్మిక ప్రగతి లభిస్తాయని ఆశిస్తూ కూర్చోటం కంటే గొప్ప మూర్ఖత్వం మరొకటి లేదు.

అఖండ జ్యోతి – సెప్టెంబరు, 1966, 45వ పేజి.

మా గురుదేవులు మాభౌతిక సౌకర్యాలను ఒక్కొక్క దాన్నీ తొలగించారు. త్యాగ – బలిదానాల అగ్నిలో ఎక్కువగా తపింపచేశారు. మేమే వేయబోతున్న అడుగు మరింత కాఠిన్యంతో కూడినది. మాకు కలిగిన ఈ సౌభాగ్యానికి ఎంతో సంతోషపడుతున్నాం. ఎందుకంటే మా ఆత్మిక ప్రగతి సునిశ్చిత వ్యవస్థకు చిరునామా. అనాది నుండీ ప్రతి యొక్క ఆత్మిక స్థాయికి ఎక్కి చేరుకోవాలనే వారందరూ ఈ రీతి నీతులనే అవలంబించారు. మాకు కూడా మరో కొత్త దారి ఏముంటుంది?

అఖండ జ్యోతి – సెప్టెంబర్, 1966, 46 పేజి.

ప్రియ పరిజనుల కోసం వారి ఆత్మిక ప్రగతి కోసం ఈ రాజమార్గం మీద నడవటం తప్ప వేరు దారి లేదు. గాంధీ గారు ఎవరిని ప్రేమిస్తే వారిని జైలుకు పంపేవారు. బుద్ధుడు ఎవరిని ప్రేమిస్తే వారికి సన్యాసం ఇచ్చేవాడు. మేము కూడా పరిజనులకు సౌకర్యాలు లేకుండా చేస్తాం. **ఉన్నతికి తీసుకురావటానికి అంతకంటే తేలిక పద్ధతి మా దగ్గర ఉంటే, వాటిని చెప్పటానికి సంతోషించే వారమే గాని చౌకగా ఉన్నతమైన లాభాలను పొందేటందుకు మరొక విధానాన్ని ఈశ్వరుడు చూపనందున మాకిది తప్పని సరి అయింది. ఏ మంత్రం త్యాగం చేయకుండానే ఆత్మ లాభం కలిగిస్తామనే అబద్ధపు మాటలు చెప్పటం మా వల్లగాని పని.**

అఖండ జ్యోతి – నవంబరు, 1966, 46వ పేజి.

స్వయంగా ఎంతోకొంత తపస్సు త్యాగం చేయలేని వారు ఇతరులను త్యాగం, బలిదానం చేయమని ఏ ముఖం పెట్టుకుని అడగగలుగుతారు? ఇప్పుడు డప్పుకొట్టుకునే వాళ్ల ప్రభుత్వం నడుస్తున్నది. ఊక దంపుడు ఉపన్యాసాలు, వ్యాసాలు ప్రజల వినోదానికి మాత్రమే పనికి వస్తాయి.

స్వయంగా ఎంతో కొంత చేసిన వారి ప్రభావం మాత్రమే ప్రజల మీద పడుతుంది. మొదట తమ జీవితంలో త్యాగం, బలిదానం చేసి, తమ ప్రామాణికతను నిరూపించుకున్న వారు మాత్రమే ప్రజలలో త్యాగం, బలిదానం చేసే ప్రేరణను కలిగించగలుగుతారు.

అఖండ జ్యోతి నవంబరు 1966 పేజీలో

నవయుగ నిర్మాణం కోసం, కబుర్లు చెప్పటమాని, బాతాఖానీ పక్కకు నెట్టి, తమ జీవితాన్ని ప్రచండంగా, ప్రజ్వలంగా మలచుకొని అనుసరణీయమైన ఆదర్శాలను అవలంబించే వ్యక్తిత్వం కలిగిన వారు మాత్రమే ముందుకు రావాలి. చందన వృక్షం తన దాపున ఉన్న వాతావరణాన్ని సుగంధితం చేస్తున్నట్లుగానే, తమ ప్రకాశంతో అనేకులను ప్రకాశవంతులను చేయవచ్చు.

అఖండ జ్యోతి మార్చి 1964, 58 పేజీ

ఈ విచారధారను ప్రజలందరి చెంతకు చేర్చాలి.

యుగ నిర్మాణ యోజన శతసూత్ర కార్యక్రమంగా విభజించబడింది. అవి యథాస్థానంలో, యధా స్థితిలో యధా సంభవంగా కార్యాన్వితం చేయబడుతున్నవి. ఇది ఒక కార్యక్రమం, ఈ విచార ధారను, ప్రజలందరి మనసులలోనికి, గంభీరంగా ప్రవహింప చేసి, దానిని విస్తృతం చేసే కార్యక్రమాన్ని, తత్పరతతో సాగిస్తూ ఉండాలనేది ముఖ్యం. మనం కొద్ది మందిని కలిసి యుగ పరివర్తన చేయటం కష్టం. మెల్లమెల్లగా సమస్త మానవ సమాజాన్నీ సద్భావనా సంపన్నంగానూ, సన్మార్గంలో నడిచే వారిని గానూ చేయాలి. ఈ ఆలోచనా ప్రవాహం ప్రజల మనస్సులలోనికి లోతుగా ప్రవహించి నిలిచినప్పుడే ఇది సంభవం. అందువల్ల, మన చుట్టూఉన్న క్షేత్రంలో ఈ

ప్రకాశాన్ని వ్యాపింప చేసే బాధ్యత మన పరివారంలోని ప్రతియొక్కరి మీదా ఉన్నది. ఇతర కార్యక్రమాలు జరుగుతున్నా, జరుగుతుండకపోయినా ఈ విచారధారతో ఎక్కువ మందిని ప్రభావితం చేయటం సాగుతూనే ఉండాలి. అందుకు **మీ సాధనాలు శ్రమ, తనువు, మనస్సు పని చేస్తూ ఉండాలి.** ఈ విధమైన ప్రవృత్తిలో నిమగ్నులైన వారు నా వారసులు కాగలుగుతారు. ధనంకాదు, నా వద్ద ఉన్నది లక్ష్యం. దాన్ని నెరవేర్చే బాధ్యత తీసుకున్నవారు నా వారసులు. వారికి మాత్రమే మా ఉత్తరాధికారం లభిస్తుంది.

అఖండ జ్యోతి డిశంబరు 1964 పేజీలు 49,50

ప్రస్తుతం మేము అన్వేషించి సంగ్రహించే మణి, మాణిక్యాల మాలను యుగ చేతనా మహాశక్తి గళసీమలో అలంకరించాలి. అట్టి సుసంస్కారవంతుల అన్వేషణ, అనే యుగ నియంత్రణ జరుగుతున్నది. వారు చురుకుగా లేచి నిలబడాలి. ఆపత్కాలంలో శౌర్యాన్ని ప్రదర్శించే సేనాపతుల రీతిని విజయశ్రేణి వరించే అధికారుల (అర్హుల) రూపంలో ప్రకటితం కావలసి ఉన్నది. దీనులు, హీనులు కర్తవ్యఘోషణనను విని భయకంపితులై వణకిపోతూ ఎక్కడో ఒక చోట తలదాచుకోవాలని చూస్తారు. ఏదో ఒక రోజున అందరూ పోవలసిందే కాని కళంకంతో తలెత్తుకోలేకుండాపోగూడదు.

అఖండ జ్యోతి – సెప్టెంబరు 1988 , 61 పేజీ

పెద్ద మనుషులుకాదు, మహా మానవులు కావాలి

ప్రతి మనిషీ గొప్పవాడు కావాలని తపన పడుతుంటాడు. అది మానవ స్వభావం. దాన్ని ఎవరికీ నేర్పవలసిన పనిలేదు. ధనం, పదవి, ఇంద్రియ సుఖాలు, ప్రశంస, ఆరోగ్యంలను కోరుకోనిదెవరు? వాసన, తృష్ణ

నెరవేర్చుకోటానికి ఎవరు వ్యాకుల పడరు? ప్రశ్నోత్తర పరాయణత్వం లేనిది ఎవరికి? మన కుటుంబ సభ్యులను గొప్పవారిని చేయాలని అందరి కోరిక. వారిని మహా పురుషులుగా, దేవ మానవులనుగా చూడాలనే అభిలాష ఎప్పటికీ ఉంటుంది. వస్తుతః, మహా మానవులను తయారు చేయటమే వ్యక్తి గత జీవన సాఫల్యం, సమాజ సౌభాగ్యంగా అంగీకరింపబడుతున్నది. **మానవ జీవితానికి సార్థకత మహా మానవులు కావడంలోనే ఉన్నది.** అది తప్ప నేటి పరిస్థితులు మహా మానవుల ఆవశ్యకతననుభవిస్తున్నాయి. వారికోసం అల్లాడుతున్నాయి. ప్రతి క్షేత్రంలోనూ వారి అభావంతో వికృతి చెంది నాశనం వేపు పయనిస్తున్నది. మంచి స్థాయి, పెద్ద మనిషి తనం, కావాలనే దప్పికతో అలమటిస్తున్న ప్రజలు కలుపు మొక్కలవలె పెరిగిపోతున్నారు. కాని మహా మానవులు ఉద్భవిస్తున్న స్థలాన్ని గురించి వింటున్నారు. నక్కల గుంపులు గట్టి ఊళలు వేస్తుంటే సింహాల గుహలు నిశ్శబ్దమైపోతుంటాయి. ఈ యుగంలో అతి పెద్ద విశ్వము యొక్క ప్రతి క్షేత్రంలోనూ సమస్యలకు, శోక-సంతాపాలకూ పరిష్కారం దొరుకుతుంది. మన పరివార సంఘటనం మనం ఇట్టి ప్రయోజనం కోసమే చేస్తున్నాం. ఈ గని నుండి నర రత్నాలు వెలువడి చరిత్రలో ఒక నూతనాధ్యాయాన్ని ప్రారంభం చేయాలి. యుగ పరివర్తన వంటి మహత్తర ఉద్యమాన్ని తక్కువ స్థాయిలోని వారు నిర్వహించలేరు. మహా పురుషుల శ్రేణికి చెందినవారు మాత్రమే చేయగలరు.

అఖండ జ్యోతి - జూన్ 1971 - 55వ పేజీ

యుగ నిర్మాణానికి బలిష్ఠమైన బాహువులు కావాలి

ఇది మన వాస్తవికతకు పరీక్షా సమయం. అజ్ఞానులకు, అసురులకు విరుద్ధంగా యుద్ధం చేయటానికి ఎక్కువ పరిమాణంలో సాధనాలు కావాలి.

జనశక్తి బుద్ధిశక్తి, ధనశక్తి ఎంత ఎక్కువగా సమీకరించుకోగలమో అంతగా చేసుకోవాలి. వెలుపలి వారందరూ వైరంతో, మాత్సర్యంతో పెనగులాటలో నిమగ్నులై ఉన్నారు. కాని యుగం పిలుపును మన పరివారం వినాలి. నెరవేర్చాలి.

కుటుంబ నిర్వహణకు అవసరమైనంత వరకే సమయాన్ని వెచ్చిస్తూ మిగిలిన సమయాన్నంతటినీ, అజ్ఞానమనే అసురులలో పోరాడటానికి ఉపయోగించాలి. పిల్లలు పెద్దవారైతే వారికి కుటుంబ బాధ్యతలను అప్పగించండి. మరెవరైనా కుటుంబ సభ్యులుంటే వారికి అప్పగించాలి. సంతానం బాధ్యతలను పూర్తి చేసుకున్న వారు వాన ప్రస్థంలో ప్రవేశించి, పరివ్రాజకులై జన జాగరణకు ఉపక్రమించాలి. ప్రతిచోటా (చిన్న) మనం పరివ్రాజకులమై సంచారం చేస్తుండటమే తప్ప ఇతర విషయాల నాలోచించగూడదు. వయసు మళ్లిన తరువాత సన్యాసం స్వీకరించాలనే కల్పన నిరర్థకం. శరీరం సగం మృతి చెందిన తరువాత, మరొకరి సహాయం తీసుకోకుండా రోజులు గడపటం కష్టం. మరి సేవా సాధనల నెవరు చేస్తారు? శరీరం బలంగా ఉంటేనే యుగ సైనికుల పాత్రను నిర్వర్తించగలుగుతారు. శరీరం మనస్సు కంటే సమర్థవంతమైనది. భావనాశీలురు, ప్రబుద్ధ జన శక్తి ఎక్కువగా అవసరం. ఎవరి **మీద ఆధారపడకుండా ఇతరులను తమ భుజ శక్తితో ఉన్నతికి తీసుకురాగలిగిన ప్రచండ జన శక్తి మాత్రమే యుగ దేవతకు కావాలి.** అటువంటి సమర్థవంతమైన, సుయోగ్యమైన జనశక్తిని ఆహ్వానిస్తున్నాం. యోగము, తపస్సు, సేవ, పురషార్థంయువకుల వల్లనే అవుతుంది. ఓల్టేజీ తక్కువైతే ఫ్యానులు, సరిగా తిరగవు. దీపాలు వెలగవు. **నవ నిర్మాణం కోసం గూడా యువశక్తి మాత్రమే పనికి వస్తుంది.** వృద్ధులు,

రోగ గ్రస్తులు ఈ పని చయలేరు. కాబట్టి మనం ఆ సమర్థులైన శక్తినే ఆహ్వానిస్తున్నాం.

అఖండ జ్యోతి – మార్చి 1975–56,57 పేజీలు.

యుగ నిర్మాణ ప్రయోజనాన్ని సాధారణ మనోభూమి గలిగిన బలహీనులు, స్వార్థపరులు, పిరికివారు నెరవేర్చలేరు. ఇందుకు సమర్థులు, తేజోవంతులూనైన ఆత్మలు అవతరిస్తాయి. వారే ఈ పని చేస్తారు. సిమెంటు, ఇనుముతో లింటర్లు వేసి, చెక్క కూర్పు అమర్చెదరు. పని పూర్తయిన తరువాత వాటిని తీసివేస్తారు. యుగ పరివర్తన వంటి మహత్కార్యం తేజస్వులు, మనస్వులు, తపస్వులైన ఆత్మలు మాత్రమే నిర్వహింపగలరు, ఎవరు కొంచెం త్యాగం, బలిదానం గురించిన ప్రసంగం వినబడగానే జంకి వెనుదిరుగుతారో వారు ఇంతటి పని చేయటానికి అనర్హులు. వారు తయారైన మట్టి చవిటిది, బలహీనమైనది. దాంతో గట్టి కుండ గూడా తయారు కాదు. ఒకటి, రెండు మాలలు జపం చేసి, ముల్లోకాలలోని సిద్ధి, రిద్ధులను దోచుకోవాలని ఆతురపడతారు. జీవన శోధన, పరమార్థాల పేరు వినబడితేనే పారిపోతారు. అటువంటి పనికి మాలిన వారికి ఆధ్యాత్మ అక్షర మాల కూడా తెలియదు. వారికి ఆత్మబలం ఏముంటుంది? ఆత్మ బలం లేని వారు యుగ పరివర్తనలో తమ పాత్రను గురించి మాట్లాడటానికి గూడా అర్హతలేనివారు.

అఖండ జ్యోతి అగస్టు 1966, 44 పేజీ

ప్రస్తుతం యుగ పరివర్తన కోసం అన్ని విధాల ప్రతిభలూ కావాలి. విద్వాంసులు అవసరం, వారు ప్రజలను తార్కికంగా ఆలోచించే వినూత్న పద్ధతిని ప్రచారం చేయాలి. కళాకారులు అవసరం. చైతన్య మహా ప్రభువు

ఆడించినట్లు ముగ్ధులను చేయండి. ధనవంతులు అవసరం. వారు ధనాన్ని విలాసాలకు ఖర్చు పెట్టకుండా **అశోక చక్రవర్తి వలె తమ సర్వస్వాన్నీ సమయం యొక్క ఆవశ్యకతను నెరవేర్చటానికి వినియోగించాలి. రాజ నీతిజ్ఞుల అవసరం ఉన్నది.** వారు గాంధీజీ, రూసో, కారల్‌మార్క్స్, లెనిన్‌ల మాదిరిగా తమ సంపర్కంతో ప్రజలకు మార్గ దర్శనం చేసి ఎన్నడూలేని విధంగా ప్రభావితం చేయాలి.

మా వీరభద్రులు ఇప్పుడైతే పని చేస్తున్నారు. మేము గూడా అదే చేశాం. లక్షలాది మంది ఆలోచనా, క్రియా పద్ధతులలో ఆమూలాగ్ర పరివర్తన తెచ్చాం. వారిని గాంధీ గారి సత్యాగ్రహుల వలె, వినోబాజీ భూదాన కర్తల వలె, బుద్ధుని పరివ్రాజకుల వలె తమ సర్వస్వాన్ని సమర్పణ చేసేటందుకు సంసిద్ధులను చేశాం. ప్రజ్ఞాపుత్రుల ఇంత గొప్ప సేన హనుమంతుని అనుయాయులైన వానరుల భూమికను నిర్వర్తిస్తున్నారు. ఈ చిన్న జీవితకాలంలో మా ప్రత్యక్ష కార్యాలతో ఎక్కడంటే అక్కడ చమత్కారాలను చూపితే వారందరినీ మా ఆత్మ ఖండాలు గిలకరించి వేయడంలో సందేహంలేదు.

అఖండ జ్యోతి – ఏప్రిల్ 1985 – 61 పేజీ

దుర్మార్గం యొక్క దుష్ప్రవృత్తులు కొన్ని సార్లు చాలా భయానకంగా ఉంటాయి. వాటిని నశింప చేయటానికి గాను పోరాటం తప్ప వేరే దారిలేదు. ఛాందసులు, ప్రతి క్రియావాదులు, దురాగ్రహులు, సమాజ వ్యతిరేకులు, ఆలోచించుటకు, న్యాయం గురించి చెప్పే మాటలు వినుటకు సంసిద్ధులు కారు. సంస్కార సదుద్దేశాలను అవలంబించే వారికి అడుగడుగునా అడ్డు తగులుతూ ఉంటారు. అటువంటి పశుత్వాన్ని పైశాచికతను

నివారించగలగటానికి పోరాడటం తప్ప వేరే మార్గం లేదు. హిందు సమాజంలో అంధ విశ్వాసాలు బలంగా వేళ్ళూనికుని ఉన్నాయి. జాతి, వంశాల ఆధారంగా ఉచ్ఛ-నీచాలు, స్త్రీల పట్ల అమానుషమైన ఆంక్షలు, అవిశ్వాసం, పేదరికం కొరకు చేసే వివాహోన్మాదం, మృతక (శ్రద్ధ) భోజనాలు, ధర్మం (మత) పేరుతో లోక శ్రద్ధను శోషింప చేయడం మొదలైన అనేక కారణాలున్నాయి. దానివల్ల లెక్కలేనన్ని వికృతులను జనింపజేస్తున్నాయి. అవిశ్వాసం, కల్తీ, లంచగొండితనం అవినీతి ప్రతి చోటా పేట్రేగి పోతున్నాయి. సామూహిక ప్రతిరోధం (ఎదురు తిరగటం) లేనందువల్ల గూండాయిజం దిన దినాభివృద్ధి చెందుతోంది. అపరాధ (నేర) ప్రవృత్తి రాత్రింబగళ్ళు నాలుగింతలవుతున్నది. ప్రభుత్వం, నాయకులు హస్తలాఘవం చేస్తున్నారు. దాంతో కాళ్ళక్రింద భూమి కదిలి పోతున్నది. ఇది కేవలం ప్రస్తానలతోను ప్రవచనాలతోను నిరోధింపబడేదిగాదు. అహంకారంతో కళ్లు మూసుకుపోయిన వారి పద్ధతిలో మార్పురాదు. వారిని దారికి తీసుకురావటానికి దాడి చేయటమే మార్గం. దీనికోసం మా మస్తిష్కంలో గాంధీజీ సత్యాగ్రహం, కార్మికుల పేరుతో, చైనా దేశ కమ్యూనిస్టుల సాంస్కృతిక విప్లవం మెదులుతున్నాయి. అనుభవాల్లో తీపి, చేదు కలిసిఉన్నాయి. అరాజకత్వం వ్యాపించకుండా అవాంఛనీయ తత్వాలను మార్చాలని ఆతురపడుతున్నాం. అందుకు ఎక్కడ స్థానిక వ్యక్తి గత సామూహిక పోరాట క్రమాన్ని జరుపుతామో, అక్కడ న్యాయం సేవకుల విస్తృత యువసేనను సంఘటితం చేయవలసిఉన్నది. గొప్ప త్యాగ బలిదానాలతో అనౌచిత్యాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలి. భావి మహా భారతం ఇదే విధంగా ఉంటుంది. అక్కడ సైన్యాలు. మహా మానవులు, ప్రజా సేవకులు, యుగ నిర్మాతలు యుద్ధం చేసెదరు. సత్యయుగం రావటానికి ముందు అటువంటి మహా

భారతం తప్పనిసరి. అవతార శృంఖల సృజనంతో పాటు సంఘర్షణ ప్రణాళికను గూడా వెంటబెట్టుకు వస్తుంది. యుగ నిర్మాణ అరుణ జ్యోతి యొక్క నిష్కళంక అవతారం భవిష్యత్తులో ఈ భూమికను దిశానిర్దేశం చేయటంలో ఆశ్చర్యమేమీ లేదు.

అఖండ జ్యోతి జూన్ 1971 – పేజీలు 60,61

రాజకీయ విప్లవ సాహసం, శస్త్రబలంతో నడుస్తుంది. ఆర్థిక విప్లవం సాధనాలు, ప్రతిభతో జరుగుతుంది. **ఇది భౌతిక పరివర్తన. దీనికి భౌతిక సాధనాలతో (పని) జరిగిపోతుంది**. మనం బౌద్ధిక, నైతిక, సామాజిక విప్లవ త్రివేణీ ఉద్గమాన్ని వెదకి సంగమాన్ని తయారు చేయాలి. ఇందుకు శీలము, శ్రద్ధ, ప్రతిభ మిక్కుటంగా గలదధీచి వంశజులు మాత్రమే ముందుకు రావాలి. వాస్తు శిల్పులు తమ విద్యా చాతుర్యంతో సఫలంగా కట్టుబడి చేయిస్తారు. మనం నూతన వ్యక్తిని నూతన సమాజాన్ని నూతన యుగాన్ని సృజించాలి. జాగృతాత్మల భావ భరిత అనుదానంతో ఈ లక్ష్యం నెరవేరుతుంది. అందుకు ఎవరిని యాచించాలి? భావన లేక, దీనత్వలతో దయనీయ పరిస్థితుల్లో మగ్గుతున్న వారినేమి అడగాలి? కర్ణుని వంటి ఉదారుడైన వాడు మాత్రమే మరణాసన్న స్థితిలో గూడా తన దంతాలను పీకి ఇవ్వగలడు. హరిశ్చంద్రుడు తన భార్యను, కుమారుని తాకట్టు పెట్టాడు. లోభ గ్రస్తులకు వారి కోరికలే తీరవు. ఇంకొకరికేమిస్తారు?

వ్యక్తి కుటుంబ సమాజముల అభినవ సంరచన కోసం సాధనల అవసరం లేదు. పరిస్థితుల అనుకూలతతో పనిలేదు. కావలసింది ప్రఖరమైన ప్రతిభ. వారిలో ఋషి రక్తం ప్రవహించే చాతుర్యం అన్నిటి కంటె తెలివి గలదని అనుకుంటారు. నక్క దూర్తత్వం అందరికీ తెలుసు. నిధులకు కాపలా కాసే

సర్పం లక్షాధికారి. భావనాత్మక సృజనంలో పనిముట్ల అవసరం ఉన్నది. ఆదర్శాల పట్ల దృఢమైన శ్రద్ధ **అనే బట్టీ పట్టిన అష్టధాతువు** వంటి వ్యక్తిత్వం కావాలి. లోకసేవాక్షేత్రం దోపిడీ చేయటానికి దాగి ఉంటారు. వారి ఆటలు సాగవు. వెలుగుతున్న దీపమే వెలుగు చూపుతుంది.

అఖండ జ్యోతి మార్చి 1978 పేజీలు 61,62

ధర్మ తంత్ర నాయకత్వ భారాన్ని ధర్మ తంత్రం భుజాల మీద మోప వలసిన సమయం వచ్చింది. ధర్మక్షేత్రంలో కృషి చేసే వ్యక్తులు నవ నిర్మాణ వాస్తవ పాత్రను నిర్వర్తిస్తారు. మానవ జాతి అంతులేని కష్టాలను నివారించగల శ్రేయస్సు ఈ యుద్ధ భూమిలో పోరాడే వారినే వరిస్తుంది. అందువల్ల ప్రతి యొక్క ప్రబుద్ధమైన ఆత్మ ముందుకు సాగాలని యుగం పిలుస్తోంది. ధర్మము (మతం) యొక్క ప్రస్తుత స్వరూపాన్ని పరిష్కృతం చేయాలి. దాని మీద పేరుకుని ఉన్న పనికిరాని తన మనే మలినత్వాన్ని కడిగివేసి స్వచ్ఛమైన వాతావరణాన్ని తయారు చేయాలి. ఈ శస్త్రంతోనే ప్రస్తుత ప్రమాదకర పరిస్థితులను అంతం చేయగలం. అందుకు భవానీ ఖడ్గం వంటి సునిశితమైన ఆయుధం కావాలి. దానితో యుద్ధం చేస్తేనే మన లక్ష్యం నెరవేరుతుంది. ఇప్పుడున్న స్వరూపంతో ధర్మ తంత్రం వల్ల ప్రయోజనం లేదు. దీనిని మార్చి తల క్రిందులు చేసి సంస్కరించటం అనివార్యం.

సంస్కరింపబడిన ధర్మతంత్రం యొక్క ఉపయోగం సంస్కరింపబడిన అంతఃకరణ గలిగిన, ప్రబుద్ధులైన వ్యక్తి సంస్కరింపబడిన పద్ధతిలో చేస్తేనే కలుగుతుంది. దానితో విశ్వసంకటాన్ని నివారించి, ధరిత్రిపై స్వర్గాన్ని అవతరింపచేసి, నరుని నుండి నారాయణునిగా తీర్చిదిద్దేటందుకు అవతరణ చేస్తే కోరిన ప్రయోజనం నెరవేర్చేటందుకు చాలా మంది భగీరథుల అవసరం

ఉన్నది. ఈ ఆవశ్యకతను ఎవరు నెరవేరుస్తారు? భారత మాత మన వంక ఆశాపూరిత దృక్కులతో నిరీక్షిస్తున్నది. అంతరిక్షంలో ఆమె అభిలాష ఈ మాటలలో ప్రతిధ్వనిస్తున్నది.

ఆ రోజుకోసం సింహికలు సంతానాన్ని ప్రసవిస్తున్నాయి.

మా సింహాలతో చెప్పాలి ఆ దినం వచ్చింది, వత్సలారా అని!

ముత్యాల హారాన్ని ధరించాలని ఆకాంక్ష

పరమపూజ్య గురుదేవులు ఆయన జన్మ వజ్ర జయంతి జరిపే సందర్భంగా **పదివేల మంది ప్రాణ వంతులైన ముత్యాల హారాన్ని ధరించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.** ఇప్పుడు పరమ వందనీయ మాతాజీ గూడా మన మధ్య శరీరంతో లేరు. అందువల్ల ఇప్పుడు పదివేల మంది ఉత్సాహవంతులైన ముత్యాల హారాన్ని పూజ్య వరుల గళంలోనూ పదివేల ఉత్సాహవంతులైన సోదరీమణీ మౌక్తికాలను గుది గ్రుచ్చి వందనీయ మాతాజీ గళసీమలోనూ ధరింప జేసే సంకల్పంతో మనం అందరం జన్మ శతాబ్ది వత్సరంలో ప్రవేశిస్తున్నాం. **రెండు లక్షల మంది ప్రజ్ఞాపుత్రుల మాధ్యమంతో రెండు కోట్లమంది ప్రజ్ఞా పరిజనుల వ్యవస్థను తయారు చేయటం మన సంకల్పం.** పదివేల మంది ప్రాణ వంతులైన వజ్రాల వంటి మన సోదరులతో పాటు పదివేల మంది ప్రాణ వంతులైన సోదరీ మణులు, ఒక్కొక్కరూ పది మంది ప్రజ్ఞా పుత్రులను తయారు చేస్తే లక్షమంది ప్రజ్ఞా పుత్రులు, మరో లక్ష మంది ప్రజ్ఞా పుత్రికలు తయారవుతారు. ఈ రెండు లక్షల మంది ప్రజ్ఞా పుత్ర–పుత్రికలు, ఒక్కొక్కరు వందమంది ప్రజ్ఞా పరిజనులను తమ మిత్రుల నుండి సేకరించే సంకల్పాన్ని తీసుకోవాలి. అప్పుడు రెండు కోట్లమంది ప్రజ్ఞా పరిజనులను తయారు చేయాలనే పూజ్య గురుదేవుల ఆకాంక్ష నెరవేరుతుంది.

ఈ సంఘటనా ప్రక్రియ శాంతి కుంజం ద్వారా నిర్ధారింపబడిన దానిననుసరించి నూతన పరిజనుల ప్రజ్ఞా పుత్ర, పుత్రిక **అందరూ గురుదేవుల సందేశవాహకులుగా, జ్ఞాన యజ్ఞ ప్రచారకులుగా తయారు కావాలి. కోట్లాది మంది వద్దకు గురుదేవుల విచార ధార శతాబ్ది వర్షం వరకు చేరుతూనే ఉంటే మనం సఫలీకృతులమవుతాం.**

ప్రజ్ఞాపుత్రుల నుండి గురుదేవులు ఆశించేదేమిటి?

పూజ్య గురుదేవులు అఖండజ్యోతి 1985 ఆగస్టు పత్రికలో ప్రజ్ఞా పుత్రులకు బాధ్యతలనప్పగిస్తూ వ్రాశారు "మహాకాలుడు ప్రజ్ఞా పుత్రుల భుజ స్కంధాల మీద ఒకే ఒక కార్యాన్ని నింపాడు. అది జనమానసంలో మహా ప్రజ్ఞా ప్రకాశాన్ని నింపటం. నిజంగా మీరు బాధ్యతలను స్వీకరించారా? లేదా? అనేది తెలుసుకోవాలి. అది నెరవేరితే, తపిస్తున్న ధరిత్రిని సస్యాను కూలమైన వర్షంతో తడపగలిగే మహా మేఘం కంటే తక్కువగాదు. సమయం కోరిక చాలా పెద్దది. అందుకోసం స్వల్ప పూజలు చాలవు. కాలుతున్న పేనం మీద నాలుగు చుక్కలు నీళ్ళు పడితే ప్రయోజనమేమిటి? దానికోసం ఇప్పుడు తల క్రిందులుగా ఉన్న దాన్ని తల క్రిందులు చేసి సరిగా నిలబెట్ట గలిగే సమర్థులైన వారి కృషి కావాలి. ఇందుకు ప్రజ్ఞా పుత్రులు సర్వథా సమర్థులు, పరిస్థితులు బాధ కలిగిస్తుంటే, వాటిని దెబ్బ కొట్టి అడ్డంకులను తొలగించి దారిని సరిచేయాలి. స్రష్ట యొక్క రాజకుమారుడైన మనుష్యుడు బలహీనుడు కావటానికి కారణం, అతడు లోభ మోహ, అహంకారాలనే బేడీలను వేసుకుని ఉండటం ఒక్కటే. సామాన్య భారతీయుని స్థాయిలో జీవితం గడుపుతూ, కుటుంబాన్ని చిన్నదిగా, సభ్య, సుసంస్కృతులతో కూడినదిగా స్వావలంబన కలిగిందిగా నిలబెట్టుకుంటే, యుగ ధర్మం యొక్క అత్యున్నత

స్థాయి నిర్వహణ అందరికీ సులభంగా, సహజంగా కలుగుతుంది. సంకీర్ణమైన స్వార్థం, అహంకారంతో కూడిన ప్రదర్శనలు చాలా తగ్గించుకున్నట్లయితే ఆలోచనా పరులందరికీ ఆత్మకల్యాణం కలిగి, యుగ నిర్మాణం అవసరం తీరుతుంది. వజ్ర జయంతి సందేశం, ప్రజ్ఞా జయంతి సందేశం, ప్రజ్ఞా అభియానంపట్ల సూత్ర సంచాలకునిపట్ల (గురుదేవులు) నిజమైన శ్రద్ధ ఉంటే ఆయనను స్తుతించటం మాత్రమే గాక ఈ వినాశకరమైన అగ్ని పర్వతం మీద కూర్చుని ఉన్న ప్రపంచం పట్ల శ్రద్ధాంజలి సమర్పించాలి.

ఇప్పుడు ప్రతి యొక్క ప్రజ్ఞా పుత్రుడు తన స్వరూపాన్ని తెలుసుకుని తదనుగుణ:గా జీవిత దిశాధారను నిర్ధారించుకోటానికి మహా కాలుని నిర్దేశ నిర్ధారణగా శిరసావహించాలి. సాకులు చెప్పి, పిసినారి తనంతో చింతలతో నిండిన ఆవరణలో ముఖం దించుకుని తప్పించుకునే ప్రయత్నం చేస్తే కష్టాలు తప్పవు. అమూల్యమైన సమయాన్ని గనుక కోల్పోతే, జరిగే హానికి అంతుండదు. అందుకుగాను అంత్య కాలం వరకూ అనంత కాలం చింతించక తప్పదు. పశ్చాత్తాప్పడి లాభంలేదు.

జన్మ శతాబ్ది వర్షం 2011-2012

ఈ మిషన్ చరిత్రలో 2011 వసంత పంచమి మొదలుకుని 2012 వసంత పంచమి మధ్యకాలం ఒక సంవత్సరం అతి మహత్వ పూర్ణమైనది. పరమ పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య మహోదయుల వంటి బ్రహ్మాండమైన వ్యక్తి జన్మ శతాబ్ది ఇది. ఆయన విక్రమ శక సం॥ 1968 ఆశ్వయుజ కృష్ణ త్రయోదశీ. క్రీ.శ. 1911 సెప్టెంబరు 20, పావన వేళ, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం, ఆగ్రా జిల్లా, ఆవల ఖేడా గ్రామంలో జన్మించారు. కాని ఆయన జీవితమంతా తమ గురుదేవులు దర్శనమిచ్చి దీక్ష నిచ్చిన

వసంత పంచమీ పర్వదినాన్నే జన్మదినంగా జరుపుకున్నారు. మనం గూడా ప్రతి సంవత్సరం వసంత పంచమినే గురుదేవుల జన్మదినంగా జరుపుకుంటున్నాం. ఒక వాసంతీచపేటం (దెబ్బ) హర్ష ఉల్లాస, ఉత్సాహాలతో ఈ రోజున ఆయనకు శక్తిపాత రూపంలో తగిలింది. దాంతో జీవిత మంతా, ఆయన, ఈ రోజుననే ఆయన గురుదేవులు ప్రతి సంవత్సరానికీ ఒక గొప్ప లక్ష్యాన్ని నిర్దేశాన్ని సూక్ష్మచేతన ద్వారా ప్రసాదించారు. గురుదేవుల విచార ధార వలన ప్రేరణపొంది మనం ఈ క్రింది కార్యక్రమంలో పరిపూర్ణ శ్రద్ధ, సమర్పణ పురుషార్థాలతో నిర్వహించటానికి ప్రయత్నం చేద్దాం.

మన వ్యవస్థను బలోపేతం చేయాలి

పరమపూజ్య గురుదేవులు 1980 అఖండ జ్యోతి పత్రికలో వ్రాశారు" చిన్నచిన్న అణుకణాలమైన మనం సంఘబద్ధులమై ఒక విశిష్ఠ శక్తి ప్రవాహాన్ని ఆవిర్భవింప జేయాలి. ప్రస్తుత విభీషికలను, విడంబనలను (ఆపదలు) ఈ స్వల్ప సామర్థ్య బలంతోనే నిరోధించాలి. యుగ నిర్మాణం కోసం ఏ అవతారమో దేవదూతో దిగి వస్తారని ఎక్కువ కాలం ఎదురు చూస్తూ కూర్చోటం కుదరదు.

గత సంవత్సరంలో చాలా వేగంగా మన మిషన్ విస్తరించింది. ఇప్పుడిది ఒక వ్యవస్థిత, వికేంద్రిత తంత్రం రూపొందించుకొని, ప్రతి చోటా కేంద్రం నుంచి తరలివెళ్ళి సమయ దానం చేసెడి ప్రతినిధులు మార్గదర్శనం చేస్తుంటే కొద్దికాలంలోనే దీని ప్రతిఫలం అధిక విలక్షణం రూపంలో చూడవచ్చు. ఉద్యమం గూడా వేగాన్ని పుంజుకుంటుంది. సాహిత్య విస్తరణ పటలంతో జ్ఞాన చేతన గూడా విస్తరించటం చూడవచ్చు. మిషన్‌కు సంబంధించిన హిందీ, ఇంగ్లిష్, ప్రాంతీయ భాషల పత్రికలన్నీ అతివేగంగా ప్రజల వద్దకు చేరతాయి. మనం ఆత్మీయతతో, జీవన సాధనా దృక్పథంతో ఈ పని చేయాలి.

ఈ బ్రహ్మాండమైన వ్యవస్థ సక్రమంగా పని చేస్తుంటే. మన గురుసత్తా వేదన తీరిపోతుంది. మన వ్యవస్థ పెరిగి పెద్దదవుతున్నకొద్దీ మన ఆత్మీయత, భావ సంవేదన, వ్యవహారకౌశలం, అనుశాసనాలు బలోపేతం కావాలి. ఈ లక్ష్యాన్ని ముందుంచుకుంటే మనం ఖచ్చితంగా విశ్వమంతటా ఒక అతి గొప్ప యజ్ఞీయ భావంతో పని చేసే తంత్రం రూపంలో వ్యవస్థితం అవుతాం. ఈ పని మనం చేయగలిగితే పూజ్య వరుల జన్మ శతాబ్దీ వర్షంలో ఆయన చరణాల వద్ద ఇది ఒక సార్థకమైన నిజమైన పుష్పాంజలి అవుతుంది.

భారతదేశం ప్రతి అంగుళం సాధనా మయం కావాలి

ఏ కార్యమైనా విజయవంతం కావాలంటే దాని మూలంలో జీవన సాధన ఉండాలి. ఆధ్యాత్మిక పురుషార్థం ఉండాలి. భావ సంవేదనలను పరిష్కరించి ఎప్పుడైతే జీవన సాధనను వేగవంతం చేసే సార్వభౌమ జాతీయ సాధనా పద్ధతి వికసిస్తుందో, అప్పుడు సంప్రదాయం, మతం, ధర్మం, పేరుతో విభజింపబడిఉన్నటువంటి రాష్ట్రం యొక్క సంపూర్ణ శక్తి పునర్నిర్మాణ మనే పావన ప్రయోజనంలో నిమగ్నమై తీరుతుంది. ఇప్పుడు రాష్ట్రమేధానికి సమయం వచ్చింది. దేశమంతా సాధనా చక్రంలో నిమగ్నం కావాలి, గాయత్రీ పరివార్ వ్యవస్థ. ఇది మండలంగా వికసితం కావటానికి ముందడుగు వేసింది. ధర్మ ప్రధానమైన ఈ దేశంలో, వేల, లక్షల దేవాలయాలు, విభిన్నమైన మతాలు సంప్రదాయాలలో ప్రాణాన్ని ఊదాలి. అవి ప్రజలందరి మతాలలో, సంప్రదాయాలలో ప్రాణాన్ని ఊదాలి. అవి ప్రజలందరిలో పరమేశ్వరుడు వెలుగొందే కేంద్రాల రూపంలో వికసితం చేసినట్లయితే ఒక గొప్ప, విస్తృతమైన ఆధ్యాత్మిక విప్లవం మొదలవుతుంది.

గాయత్రీ సాధన సంబంధంగా సంవ్యాప్తమైన భ్రాంతులు ఇప్పుడు

తగ్గిపోయాయి. మనం గాయత్రి మర్మం, సద్బుద్ధి కొరకు ప్రార్థనలో మర్మం, యజ్ఞంలో మర్మం మన జీవితాన్ని యజ్ఞమయం చేసుకోవటం, మనలో దేవత్వం జాగృతం కావటం, ఈ ఆధారం మీద విప్లవ కారకమైన దేవతను మేలుకొలిపే పని ఇకముందు చేయాలి. ఇది తెలుసుకుని ముందుకు నడిస్తే మనం ఒక బ్రహ్మాండమైన రాష్ట్ర మేధం యొక్క ప్రయాజ రూపంలో భారత భూమి ప్రతి అంగుళంలో సంస్కారాన్ని సంచరింపచేయవచ్చు. గాయత్రీ తపోభూమి (మథుర) నుండి విభిన్న భాషలలో గాయత్రీ మంత్రలేఖన కార్యం వేగవంతం చేయబడింది. మెలకువను వ్యాపింపచేయటానికి గాయత్రీ విజ్ఞానానికి సంబంధించిన సాహిత్య ప్రదర్శనలను మేళాలను ప్రతి చోటా ఏర్పాటు చేస్తున్నాం. మనం ఈ ఉద్యమాన్ని విశ్వవ్యాప్తం చేయాలి. వచ్చే సంవత్సరాలలో భారతదేశంలోని ప్రతి అంగుళం సాధనామయం చేయాలి. దీన్ని ఒక వ్రత దీక్షగా చేపట్టాలి. ప్రతి యొక్కరూ పది మందికి కొత్త సాహిత్యాన్ని అందజేయాలి. మంత్ర లేఖనం చేయటానికి ప్రేరేపించాలి. అప్పుడు పెద్ద సంఖ్యలో సాధకులు చేరతారు. మానవ జాతి ప్రస్తుతం అనాగరికత యొక్క చరమసీమలో విహరిస్తున్నది. సాధన ప్రభావంతో మాత్రమే నరపిశాచాల బుద్ధిని మార్చగలం.

మన గాయత్రీ-యజ్ఞ ఉద్యమం

పరమార్థం కోసం చేసే శ్రేష్ఠతమమైన కర్మపేరే యజ్ఞం. మన జీవితం యొక్క ప్రతి మహత్వపూర్ణ దిశగూడా యజ్ఞీయ కర్మతో ముడిపడి ఉన్నది. కుండీయ యజ్ఞాలతో మొదలుకుని విస్తృత స్థాయిలో దీప యజ్ఞాలు గూడా విశ్వ మంతటా నిర్వహింపబడుతున్నాయి. ఇక ముందు చేతనా విస్తరణ మహా యజ్ఞాలు జరుగుతాయి. కాని యజ్ఞీయ శక్తి యొక్క సునియోజిత

తంత్రం తయారు కాకపోతే మనం పడే శ్రమంతా వృధాకావచ్చు. సమయం యొక్క ప్రభావాన్ని విస్మరించి మనం యజ్ఞీయ జీవనాన్ని అవలంబించే ఉప్పెనను మనం ప్రజలలో ఉత్పన్నం చేసినట్లయితేనే లోక శిక్షణ కోసం చేసే ఈ యజ్ఞాలలో ప్రాణం పుంజుకుంటుంది. యజ్ఞంతో ఆరోగ్య సంవర్ధనం, పరోక్ష జగత్తు యొక్క సంశోధన వాతావరణ కాలుష్య నివారణ, అన్నీ బాగానే ఉంటాయి. కాని మన యజ్ఞం ఒక ఉద్యమం ఒక సముదాయాన్ని శ్రేష్ఠమైన సంకల్పాలతో నింపటానికి దేవ దక్షిణ ద్వారా దురలవాట్లను వదిలిపెట్టటం, దేవత్వందిశకు మరలటం, వంటి వాటికి గతి నిచ్చి శక్తిని సమాజ నిర్మాణ ప్రక్రియలో వినియోగించటం మనపని. ఈ లక్ష్యం లేకపోతే యజ్ఞశక్తి అనుయాజ లేకపోవటం వల్ల వృధా అవుతుంది. **యజ్ఞమయ జీవనం గడిపే ప్రేరణ ఎంత ఎక్కువ మందిలో కలిగిందీ అంచనా వేయగలగాలి.** అప్పుడే యజ్ఞం సఫలమయిందీ, లేనిదీ తెలుస్తుంది. గాయత్రీ పరిజనులు విధి పూర్వకంగా యజ్ఞాన్ని నిర్వహిస్తారు. రుసుములు తీసుకోరు. మనం చౌకబారు పాండిత్యాన్ని ప్రదర్శించటం లేదు, అనే విషయాన్ని జాగ్రత్తగా గమనించాలి. ఈ విషయంలో ఆత్మ చింతన చేసుకోవాలి. విచార క్రాంతి భావ విప్లవం కోసం దీపయజ్ఞాలను ఎక్కువ చేయాలి.

21 వ శతాబ్ది మహిళా శతాబ్ది

ఈ శతాబ్దం మహిళా జాగరణ శతాబ్దం, కరుణకు ప్రతిబింబం మాతృత్వానికి సాకార ప్రతిమ సృజన, ధైర్యాలకు దేవత నారీశక్తి. ఆ నారీశక్తిని గర్భంలోనే నాశనం చేయుట జరుగుతున్నది. దీనికి ముఖ్యమైన కారణం సమాజంలో పురుషుని ఆధిక్యత వ్యాపించి ఉండటం, ఆడపిల్ల పుట్టిందంటేనే చాలా మంది భయపడటం ఒక అభిశాపంగా మారటం, మూఢ విశ్వాసాల

విషయంలోనైతే ఇదంతా నిరక్షరాస్యత వల్లనే వ్యాపిస్తున్నది. అక్షరాస్యత పెరిగి, జన జాగృతి జరిగినప్పుడు మూఢనమ్మకాలు తగ్గిపోతాయి. కాని చదువుకున్న కుటుంబాలలో కూడా భ్రూణ హత్యలు జరుగుతున్నాయి. సంపన్నులకు డాక్టర్లు సహాయపడుతున్నారు. స్త్రీ ధనం పేరుతో వరకట్నాలివ్వటం, ఆడపిల్ల పరాయి సొత్తు అవుతుందనే భావన తో వివక్ష జరుగుతున్నది. కాని ఈ రోజున ఎంత మంది మగపిల్లలు తల్లి దండ్రులను వదలి విదేశాలకు పోయి స్థిరపడటం లేదు? మనం ఈ క్షేత్రంలో గురుదేవుల బాధను మన బాధగా చేసుకుని నారీ జాగరణ ఉద్యమంలో నాలుగు కార్యక్రమాలను చేపట్టాలి. 1. కన్యాభ్రూణ హత్యలను నివారించటానికి దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపట్టాలి. 2. ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలి. 3. మహిళలకు నాయకత్వం అప్పగించాలి. 4. విద్యావంతులను చేసి స్వావలంబన సమకూర్చటం. ఇందుకు ముందుకు సాగి కృషి చేయాలి. భవిష్యత్తులో ఈ ఆధారంతో ప్రతి చోటా నారీ సంఘాలను ఏర్పాటు చేయాలి. మూలతః, సంస్కారం, విద్య, ఆరోగ్యం, సంరక్షణ, స్వావలంబనల ఆధారంతో ఈ స్త్రీశక్తీ కరణ ప్రక్రియను సాకారం చేయాలి.

యువశక్తి జాగరణ

ప్రస్తుతం మన దేశం సర్వాధికంగా యువతాదేశం. ఈ సమయంలో మనం యువతీ, యువకులకు శక్తివంతమైన మార్గ దర్శనం చేసి, వారిని యుగ నిర్మాణ సేవలో చేర్చుకోవాలి. వారిని సునియోజితం చేయాలి. స్వాతంత్రోద్యమ కాలంలో ఎటువంటి తుఫాను ప్రభంజనం చెలరేగిందో మనకు తెలుసు. యువతీ, యువకులు తమ విద్యా, ఉద్యోగాలకు స్వస్తి పలికి, దేశం కోసం తమను తాము సమర్పించుకున్నారు. అదే తరహాలో ఈనాడు అంతకంటే తీవ్రమైన ప్రవాహ గతి ఉత్పన్నం కావాలి. ఇప్పుడు

54 కోట్ల యువతీ, యువకులలో కనీసం 10 శాతం మంది విచార క్రాంతి (భావ విప్లవ) ప్రవాహంలో కలిస్తే మనం వారందరికీ దిశాధార నిచ్చి రాష్ట్ర (దేశ) నిర్మాణంలో పాల్గొనేటట్లు చేసెదరు. నవసృజనానికి పునాది కాగలరని మన విశ్వాసం.

యువతీ, యువకులలో అపరిమితమైన శక్తీ ప్రవహం ఉన్నది. ప్రతిభ పరాకాష్టకు చేరుకున్నది. ఆత్మలలో పరమాత్మ శక్తి వెలుగొందుతున్నది. బలిదానం చేసే సాహసం ఉన్నది. కాని ఈనాడు వారు దారి కనలేక తిరిగాడుతున్నాడు. రాజకీయాలలో వారు పావులుగా ఉపయోగింప బడుతున్నారు. వ్యసనాలకు బానిసలవుతున్నారు. మన దేశమంతటా వ్యాపించి ఉన్న యువమండలులు, భారతీయ సంస్కృతీ జ్ఞాన పరీక్ష, సంస్కృతి మండల సదస్సుల ద్వారా మనం యువతీ యువకులకు వారి లక్ష్యాల నెరుక చేసి వారిని ఆధ్యాత్మిక, సామాజిక ఉద్యమాలలో చేర్చుకోవాలి. యువశక్తి చెల్లా చెదరుగా ఉంటున్నది. వారి తేజస్సు నిరుద్యోగ ప్రవాహంలో కొట్టుకు పోతున్నది. ఆకాలవార్ధక్యానికి బలిపశువులవుతున్నారు. గ్రామీణ వికాసం, గోవిజ్ఞానం, ఎగ్రోఫారెస్టరీ వనమూలికల ఉత్పాదన కుటీర పరిశ్రమల తంత్రం ద్వారా వైకల్పిక ఉద్యోగ వ్యవస్థ కల్పించి వారి కాళ్ల మీద వారిని నిలబడే విధంగా ప్రయత్నం చేయాలి. ఆర్థిక నిశ్చింత కలిగితే యువతీ యువకులు విచార క్రాంతి అభియానంలో భాగస్థులు కాగలుగుతారు. ఈ అసంభవంగా కనిపించే కార్యక్రమం సరళమై పోవటంలో ఆశ్చర్యం లేదు. ఎందుకంటే యువవర్గం, నారీశక్తి మన వెంట ఉంటాయి.

మన ఏడు ఉద్యమాలు

1. సాధనా ఉద్యమం : వ్యక్తి నిర్మాణ, ఆధ్యాత్మిక పరిష్కార ఉద్యమం. ఇది

ఏదో ఒక సంప్రదాయానికి పరిమితం కాకుండా పలువిభిన్న సంప్రదాయాల వారు "అందరి కోసం సద్బుద్ధి, అందరికీ ఉజ్జ్వల భవిష్యత్తు కొరకు, ప్రార్థన" మాధ్యమంలో కలిసిఉన్నది. ప్రక్రియలో చాలామంది పాల్గొంటున్నారు. దీని వల్ల సామూహిక మనస్సు నిర్మితమవుతున్నది. సమాజవాతావరణం దీని కాంతి వలయం ప్రభావంతో పరివర్తన చెందుతున్నది.

2. ఆరోగ్య ఉద్యమం : యోగ, వ్యాయామం, వనమూలికా చికిత్స, పూలతోట్లలో ఆరోగ్యం, తులసి మొక్కలు పెంచటం, సంతులిత ఆహారపుఅలవాట్లు, మొదలైనవి అన్ని చోట్లా ఉద్యమం రీతిలో నడుస్తున్నాయి. సమూహం నిర్మింపబడింది. అది అందరి కోసం వైకల్పిక చికిత్సతో ఆరోగ్యాన్ని సమకూరుస్తున్నారు. ఇందులో ప్రాణిక్ హీలింగ్, యాక్యూప్రెషర్, ధ్యాన చికిత్స, యోగ క్రియలు, ప్రజ్ఞాయోగం, బంధాలు-ముద్రలతో ఉపచారం, నేత్రదానం వగైరా చేరుతున్నాయి.

3. శిక్షా (విద్యా) ఉద్యమంలో భారతీయ సంస్కృతీ జ్ఞానపరీక్ష విపులంగా ప్రయోగింపబడుతున్నది. ఈ పరీక్ష 19 రాష్ట్రాలలోఎనిమిది భాషలలో, ప్రతి సంవత్సరం జరుగుతున్నది. ఒక విలక్షణ క్రాంతి దేశమంతటా విద్యార్థి వర్గంలో వెల్లివిరిసింది. ఇప్పటి విద్యా విధానం ఏ రీతిలో ఉండాలి? ఏ పాఠ్యాక్రమాన్ని ఎంపిక చేసుకోవాలి? ఆత్మావలంబన, అనౌపచారికి విద్యాపద్ధతి ఏ విధంగా ఉండాలి? కర్మశీల విద్యాలయాలు, బాల సంస్కారశాలలను ఎలా నడపాలి? వయోజన విద్యకు సంబంధించిన ప్రభు త్వేతర స్వరూపం ఏమిటి? ఇదంతా విస్పష్టమవుతున్నది.

4. స్వావలంబన ఉద్యమం స్వదేశీ విధానానికి ప్రాణం. ప్రతి చోటా ఈ సమూహాలు ఏర్పడుతున్నాయి. కొన్ని చోట్ల మిషనరీ స్థాయిలో నడుస్తూ జీవ

విధానాన్ని కూడా లభింపచేస్తున్నారు. శుద్ధ స్వదేశీ సామగ్రి అందరికీ చేరుతున్నది. గోవిజ్ఞానంతో మిళితం చేసి ఆరోగ్యం, సౌందర్యం, సద్వినియోగం అన్ని విధాలా పరిగణనలోనికి తీసుకొని ఎన్నో ఉత్పాదనలు వెలువడుతున్నాయి. గ్లోబలైజేషన్‌తో పోటీ పడుతున్నది. ఈ కుటీర పరిశ్రమల ఉద్యమం, అందరి చేతులకు పని దొరకాలనే లక్ష్యంతో, ఈ ఉద్యమం నడుస్తున్నది.

5. పర్యావరణ జాగృతి ఉద్యమం కోసం యువ మండలులు, మహిళా మండల సదస్సులతో పర్యావరణ వాహిని (ఆపరు) ప్రబంధన వాహినీ ఏర్పాటు చేయటానికి దిశాధార ఇవ్వబడింది. ప్రతి చోటా పరిశుభ్రతా సంవర్ధనం, చెట్లు నాటటం, హరీతిమందిస్తరణ ఉద్యమం నడుస్తున్నది. ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో తేలికగా నశించిపోయేవి, రిసైకిల్ చేసిన వస్తువులను తయారు చేసే కర్మాగారాల నిర్మాణ ప్రచారానికి ప్రాముఖ్యత ఇవ్వబడుతున్నది. శ్రద్ధాల సందర్భంగా చెట్లు నాటటం, నర్సరీలు, నవగ్రహం వాటికల ప్రయోగ ప్రయత్నం విస్తారంగా జరుగుతున్నది.

6. వ్యసన విముక్తి ఉద్యమం దేశమంతటా జోరుగా సాగుతున్నది. మన పరిజనులు ర్యాలీలు నిర్వహించారు. ప్రజలలో జాగృతి కలిగింది. నిషా వ్యతిరేక పోస్టర్లు, ప్రదర్శనలు దేశమంతటా, ఊరూరా ప్రదర్శించ బడ్డాయి. త్రాగుడు వల్ల కలిగే హానిని తేట తెల్లం చేస్తున్న వీడియోలు, సి.డి.లు, కేబుల్ నెట్ వర్క్ ద్వారా ప్రదర్శింపబడుతున్నాయి. వ్యసనాలనుండి కాపాడుకోండి, సృజనానికి ఉపక్రమించండి అనే నినాదాలు ఊరూరా ప్రతిధ్వనిస్తున్నాయి.

7. అవినీతి నిర్మూలన ఉద్యమం లో భాగంగా గుడ్డి నమ్మకాలు, మూఢ

విశ్వాసాలకు వ్యతిరేఖంగా, ఉద్యమం కూడా, వేగవంతం చేయబడింది. పరిష్కరింపబడిన ఆధ్యాత్మ తంత్రం వల్లనే ఇది విజయవంతం కావాలి. ఈ నాటి వైజ్ఞానిక యుగంలో ప్రజలలో గూడుకట్టుకున్న చాదస్తాల స్థానంలో విజ్ఞాన సమ్మతమైన విశ్వాసాలు, నమ్మకాలను ఆధ్యాత్మిక క్షేత్రం కూడా స్వీకరించటానికి మేల్కొలిపే ప్రయత్నం జరుగుతున్నది.

నారీ జాగరణ ఈ మిషనుకు ప్రాణం. మన జనాభాలో సగం మంది మహిళలు. ప్రతి చోటా మహిళా మండలులు నెలకొని ఉన్నాయి. మేలి ముసుగులో ముగుతూ ఇనుప సంకెళ్లలో చిక్కుకున్న నారీశక్తి ఈనాడు యుగ నిర్మాణ యోజన నినాదాలు చేస్తుండటం చూడవచ్చు. ప్రతి చోటా ప్రగతిశీల నారీ సమ్మేళనాలు జరుగుతున్నాయి. యుగ తీర్థం నుండి బ్రమ్మవాదినీ సోదరీమణుల కార్యక్రమాల ద్వారా ఇది ప్రారంభించబడింది. ఇప్పుడు ఈ క్షేత్రంలో మహిళలకు శిక్షణ నిచ్చివారిని జిల్లాలన్నిటిలోనికీ మండలాలలోనికీ పంపిస్తున్నారు.

జ్ఞాన యజ్ఞ ప్రణాళికలు

1. సద్వాక్యాలు, పోస్టర్లు, స్టిక్కర్లు ప్రణాళిక

స్లిక్కర్ల మీద ముద్రించిన వాక్యులు గొప్ప ప్రేరణను కలిగిస్తాయి. ఎందుకంటే, ఆ ప్రేరణ వెనుక పూజ్య గురుదేవుల సాధన, తపోశక్తి కూడా సమన్వితమై ఉంటుంది. ఈ స్లిక్కర్లు ఎందరో వ్యక్తుల చరిత్ర, చింతన ప్రవర్తనలలో పరివర్తన కలిగించాయి. ఇందుకు ఎన్నో ప్రమాణాలున్నాయి. రెండు చక్రాల మూడు చక్రాల, నాలుగు చక్రాల వాహనాలు, బస్సులు, రైల్వే స్టేషన్లు, బస్సు స్టాండులు, కార్యాలయాలు, వ్యాపార సంస్థలు, ఇళ్లు, స్కూళ్లు, కాలేజీలలో సద్వాక్యాలను వ్రాయటం, స్టిక్కర్లు అంటించటం లేదా

పోస్టర్లు అతికించటం వల్ల ప్రేరణ కలిగించే వాక్యాలు వచ్చేపోయే వేలాది మంది సంవత్సరాల తరబడి పదే పదే చదవటం, ఆలోచించటం చేయిస్తాయి. చివరికి పాఠకుల ఆలోచనా ధోరణిని ఆచరణను కూడా ప్రభావితం చేస్తాయి. ఒకే వాక్యాన్ని పదే పదే చదవటం వల్ల వ్యక్తి ఆలోచనలో పడతాడు. ఏ ఇంటి గోడకు తలుపుకూ స్టిక్కరు అంటించి ఉన్నా ఆ ఇంట్లో వారు ఆ ఆలోచనలను అంగీకరించినట్లే సదాలోచనలను రెకెత్తించే స్టిక్కర్లు ఆ ఇంటిలోని వారి వ్యక్తిత్వాన్ని పరిచయం చేస్తాయి. వారి ఆలోచనా రీతిని ప్రతిబింబిస్తాయి. స్టిక్కర్లు కార్యక్రమాన్ని మీడియాగా చేసుకుని పూజ్యగురుదేవులను ఆయన విచార ధారను చింతనను ఇంటింటికీ మనిషి, మనిషికీ పరిచయం చేసే ఆకాంక్షను నెరవేర్చడంలో అందరూ సహకరించటానికి ఉద్యుక్తులు కావాలి.

2. గోడల మీద సద్వాక్యాలను వ్రాయటం

కుడ్యలేఖనం ఈ యుగంలో ప్రచార ప్రసాదాలకు చౌకైన నిలకడైన సాధనం. పల్లెల్లోనూ, పట్టణాల్లోనూ, గల్లీలలోనూ వ్యాపారం జరుగుతున్నది. దీని వల్ల వీటి మీద అందరి దృష్టి పడుతుంది. దీని ప్రభావం లక్షలాది మందికి మూగ సందేశం అందుతుంది. జ్ఞాన యాజ్ఞాన్ని విస్తృతం చేయటానికి అనేక విధానాలు చేపట్టబడుతున్నాయి. వాటన్నిటిలోనూ కుడ్యలేఖనం చాలా సులభం.

ఈ కుడ్యలేఖనాన్ని ఒక ఉద్యమం రూపంలో నడుపుతూ మనం ఎక్కడ సదాలోచనలను ప్రచారం చేస్తున్నామో అక్కడ సమస్తమైన పరివేషాన్ని (పరిధినీ) స్వచ్ఛంగా శోభాయమానంగా చేస్తున్నాం. ఈ విధంగా స్వల్ప సాధనాలతో, సామాన్యమైన ప్రయత్నంతోనే ఒక మహత్కార్యాన్ని సుసంపన్నం చేసే గౌరవాన్ని పొందగలం.

3. చల పుస్తకాయలయ ప్రణాళిక

పూజ్య గురుదేవులు వ్రాశారు. "విశ్వశాంతి కొరకు చేసే సమస్త ఉపాయాలలోనూ జ్ఞాన యజ్ఞం అత్యుత్తమమైనదని". ఈ గొప్ప కార్యక్రమం కోసం మనం కొంచెమైనా సహకరించలేమా?. ఈప్రశ్నను ఎవరికి వారు వేసుకోవాలి. ఎంతోకొంత జరుగుతుందని అంతరాత్మ చెప్పినప్పుడు అన్నిటికంటే ముందు చలపుస్తకాలయాలను నడపాలి. జేబులో పుస్తకాలు నింపుకుని సంచరించటం వల్ల ప్రాచీన కాలంలో సాధు బ్రాహ్మణులు తమ బహు మూల్య జీవనాన్ని ఉత్కృష్టం చేసుకున్నట్లు మనమూ చేసుకోగలం. చల పుస్తకాలయాలు నడపటం వల్ల మనం నిజమైన ప్రజా సేవ చేసే, నిజమైన ధర్మార్థులం, నిజమైన జ్ఞానులం, నిజమైన వివేక వంతులం, నిజమైన దేవ భక్తులమని చెప్పుకోవచ్చు. చల పుస్తకాలయాలను నడపటం అన్నిటికన్న గొప్పదానం. అన్నిటికన్న గొప్ప పుణ్యకార్యం, అన్నిటికన్న గొప్ప పురుషార్థం, అన్నిటికన్న గొప్ప సాధన. నిజమైన శ్రాద్ధకర్మ ఈ చలపుస్తక వితరణం, ఈ అశ్వాసనతో మనం చల పుస్తకాలయాన్ని నడుపుతున్నాం.

4. జ్ఞాన దేవత నడిచి తిరిగే మందిరం – జ్ఞాన రథం

ప్రతి దినం జ్ఞాన రథాన్ని తీసుకుని కొన్ని గంటలపాటు వీధి వీథి తిరుగుతూ ఎంపిక చేసిన వారికి చౌకగా సాహిత్యాన్ని చదివింపచేసి తిరిగి తీసుకునే విధానాన్ని అవలంబించాలి. పాత పత్రికలు చక్కగా బైండు చేసి పుస్తకాల మాదిరిగానే ఉపయోగించుకోవచ్చు. చౌక కావటం, ప్రాణ చేతన దృష్టిలో ఇది వెలుగుతున్న నిప్పురవ్వలుగా చెప్పుకోవచ్చు. మొదట్లో రాట్నం త్రిప్పటం చాలా కష్టంగా తోస్తుంది. అలవాటైతే చాలా తేలిక. అలాగే క్రమంగా సాహిత్యాన్ని అందరూ కోరుకుంటారు. అందంగా అలంకరించి,

మనసునుదోచే లాగుడు బండ్ల రూపంలోనూ సైకిళ్ల మీద, సైకిల్ రిక్షాలలోనూ, ఆటోరిక్షాలలోనూ, మారుతీ వాన్‌లలోనూ నలువైపులా ఆదర్శవాక్యాల పోస్టర్లు అలంకరించి, అందమైన అతి సుందరమైన జ్ఞాన రథాలను తయారు చేయవచ్చు. వీటిని చూచి ఆకర్షితులై చాలా మంది చుట్టూ చేరుతారు. పుస్తకాలను చదవటానికీ ఆతుర పడతారు. దారిలో ఆఫీసులు, స్కూళ్లు, కార్ఖానాలు వస్తుంటాయి. దాంతో పుస్తక విక్రయం పెరుగుతుంది.

5. విద్యావ్యాప్తికి సఫల ప్రయోగం – పుస్తకమేళా

దేవాత్మ హిమాలయాల హృదయక్షేత్రం నుండి వచ్చే భావతరంగాల ఒక చింతన మనస్సులో పొంగులు వారింది. దేశ మంతటా ఎందరో ప్రకాశకులు (పబ్లిషర్స్) సమావేశమై ప్రతి చోటా పుస్తకమేళాను ఏర్పాటు చేస్తున్నారు. పూజ్య వర్యుల క్రాంతి కర సాహిత్యాన్ని పుస్తకమేళాలలో ప్రదర్శించవచ్చు గదా! అని ప్రథమ పుస్తక మేళా సాఫల్యం, ఉపలబ్ధి మనస్సును ఉప్పొంగజేసింది. ఉత్సాహాన్ని పురికొల్పింది. చూచిన పరిజనులందరూ ప్రతి చోటా ఈ ప్రయోగం చేయాలని సంకల్పించారు. త్వరలోనే అది గాలివాన కాబోతున్నది. ఇది తుఫానుగా, దావానలంగా మారి సమాజంలో వ్యాపించి ఉన్న అవినీతి, అవాంఛనీయతల మురికిని కడిగివేసి, అనాచార, అత్యాచార దైత్యులను భస్మం చేసే ప్రయత్నం ఇప్పుడు ఉత్సాహవంతులైన పరిజనులు చేస్తున్నారు.

ఈ పుస్తకమేళాల వల్ల కలిగే గొప్ప ప్రయోజనం యుగ మహర్షి సాహిత్యం **ప్రబుద్ధ సమాజ వ్యవస్థ విప్లవాత్మక** స్వరూపాన్ని ఎరుక పరచింది. ప్రబుద్ధ వర్గం గాయత్రీ పరివార్ అంటే కేవలం గాయత్రీ జపం. యజ్ఞాలూ చేసే ఒక మామూలు సంస్థ కాదు. ఒక మంచి నిరాడంబరులైన పరివాజక సమూహం

అని అర్థం చేసుకున్నారు. అంతేకాదు వీరు చౌకబారు సామాన్య పండిత వర్గం కాదని కూడా తెలుసుకున్నారు. వీరు ధరించే పసుపు వన్నె దుస్తులు త్యాగానికీ, బలిదానానికీ క్రాంతికి ప్రతీకలని గ్రహించారు.

6. స్వాధ్యాయ మండల ప్రణాళిక

ఈ సంస్థ ఎటువంటి కార్యానికీ హానికలిగించని, నష్టపరచని, త్యాగుల బలిదానం, సాహసంతో పని లేని ఒక సామాన్య వ్యక్తి సమూహం. వీరు చేసేది ప్రాథమిక ప్రయత్నం. తమ సంపర్క క్షేత్రంలోనికి ఎవరైనా ఆలోచనా పరులు వస్తే వారిలో నుండి కనీసం ఐదుగురిని ఎంపిక చేసి వారి చేత నియమిత రూపంలో ప్రజ్ఞా సాహిత్యాన్ని చదివించి తిరిగి తీసుకునే వ్రతం తీసుకుని నిర్వర్తించటం కనీసం అరగంటసేపు ప్రతి రోజూ యుగ సాహిత్యం చదవటం, చదివి వినిపించటం చేసే వారందరూ దీనిలో సభ్యులు కావచ్చు. లక్షలాది ప్రజ్ఞాపరిజనులలో నుండి నూటికి కనీసం ఒకరు ప్రజ్ఞాపుత్రుని స్థాయిలో దొరికితే చాలును. అతడు లేక ఆమె ఒక స్వాధ్యాయ మండలిని ఏర్పాటు చేస్తే చాలు. వేలాది మండలులు తయారవుతాయి. ప్రతి మండలిలో 30 మంది సభ్యులుంటే ఇటువంటి వారి సంఖ్య కోట్లుదాటుతుంది.

సక్రియులైన పరిజనులలో ప్రతి ఒక్కరు తమ నివాస స్థానంలో వారానికి ఒక రోజు జ్ఞాన గోష్ఠిని ఏర్పాటు చేయాలి. మొదట 5 నిమిషాలు ఆగరుబత్తీ వెలిగించటం గాయత్రీ మంత్రాన్ని చదవటం తరువాత 40 నిమిసాల పాటు గురుదేవులు రచించిన పుస్తకాలను చదివి వినిపించటం. చదివేవారు ముందు తయారై ఉండాలి. తరువాత 15 ని॥ చర్చాగోష్ఠి జరపాలి. డబ్బు ఖర్చు ఉండకూడదు. గంగాజలం చక్కెర, ఆవుపాలు కలిపి తీర్థం మాత్రమే ఇవ్వాలి.

7. జ్ఞాన యజ్ఞ ప్రచారకులు

జ్ఞాన యజ్ఞంలో శ్రోతలందరూ తమ విద్యా విస్తరణ కేంద్ర డిపాజిట్ల నుండి రు 100/–లు యుగ నిర్మాణ యోజనా విస్తార ట్రస్ట్, మధుర పేరుతో పంపాలి. లోక (ప్రజా) సేవకులందరూ జ్ఞాన ప్రకాశం ప్రజలందరికీ పంపిణీ కావటానికి జ్ఞాన యజ్ఞ ప్రచారకులు బాధ్యత తీసుకోవాలి.

ప్రతి నెలా వంద పుస్తకాలను కొనుగోలు చేసి విక్రయం లేదా అనుదానం రూపంలో పంపిణీ చేయాలి. సంపన్నులు ప్రతి నెలా వంద పుస్తకాలను తెప్పించుకుని ఉచితంగా పంపిణీ చేయవచ్చు. పరిజనులను జ్ఞాన యజ్ఞ ప్రచారకులనుగా చేసి ఈ పని తప్పనిసరిగా చేయాలి.

8. బ్రహ్మ భోజన ప్రణాళిక

కొత్త ప్రదేశాలలో సగం ఖరీదుకు పుస్తకాలు లభించేటందుకు విచార క్రాంతి మహత్వాన్ని అవసరాన్ని తెలియచేసే దాన వీరులైన భామం షాహీలు తమ ధనాన్ని జ్ఞాన యజ్ఞంలో సద్వినియోగం చేసి పుణ్యం పొందవచ్చు. జ్ఞాన దానం మహాదానం జ్ఞానం పొందినవారి జీవితం మారిపోతుంది. ఇది ఎవరు చేసినా అది గొప్ప పరమార్ధమే. పరమార్థం యొక్క ఈ మహా యజ్ఞంలో తమ ఆహుతులను సమర్పించటం గొప్ప సౌభాగ్యమవుతుంది. పుస్తక ప్రచురణ ఖర్చులో నాలుగోవంతుగా కనీసం 5000 పుస్తకాలను ప్రచురించే ధనం చెల్లించి వారి పేరు, చిరునామం ఆపుస్తకం మీద ప్రింటు చేయించుకోవచ్చు. ఈ పుస్తకాలను సగం రేటుకే బ్రహ్మ భోజన రూపంలో (అన్నదానం రూపంలో) ప్రచురణ చేస్తారు. సగం రేటుకు బీదవారికి పంచిపెట్టటం జరుగుతుంది. సగం రేటుకు ఈ పుస్తకాలను పొందవచ్చు. దాతలు స్వయంగా కూడా

పుస్తకాల నాలుగో వంతు మూల్యం చెల్లించి సగం రేటుకు పుస్తకాల పంపిణీ చేపట్టవచ్చు.

9. ఉచిత సాహిత్య వితరణ ప్రణాళిక

సమర్థులు దాన వీరులునైన పరిజనులు ఉచితంగా సాహిత్యాన్ని పంపిణీ చేసి తరించవచ్చు. ధార్మిక కార్యక్రమాలు, గోష్ఠులు, సమ్మేళనాలు, యజ్ఞాలు, విద్యాలయాలలో ఈ సాహిత్యాన్ని సుపాత్రులకు పంచిపెట్టవచ్చు. ఈ యుగ సాహిత్యం, స్టిక్కర్లు, పోస్టర్లు, కాలెండర్లు విభిన్న సంస్కారాలు, వివాహాలు జరిపే సందర్భంలో ప్రేమతో పంచాలి.

10. జ్ఞాన మందిరాలు స్థాపన

పూజ్య గురుదేవుల అపార సాహిత్య సాగరంలో ఒక బిందువుగా ఒక విషయాన్ని సేకరించి తయారు చేసిన పుస్తకాల గుచ్ఛాన్ని తయారుచేయాలి. మీ ఆంకాంక్షలకు అనుగుణమైన సెట్టును గాయత్రీ తపోభూమి రూపొందించి అందిస్తుంది. అభిరుచి ననుసరించి ఆ సెట్‌ను ఇంటింటి దేవ మందిరంతో పాటు జ్ఞాన మందిర రూపంలో స్థాపించాలి. పూజ్య వరులు ప్రతి ఇంటా జ్ఞాన మందిరంలో స్థాపింపబడిన సాహిత్యం రూపంలో ఆ కుటుంబంలో వైట్ హౌస్ రూపంలో నివశిస్తారు. రాబోయే తరాలకు మార్గ దర్శనం చేసే ఆకాంక్ష ఉంటుంది.

ధార్మిక సంస్థలు, విద్యాలయాలు కాలనీలు, పేటలు, గ్రామాలూ, పల్లెలలో సామూహిక జ్ఞానమండలాల స్థాపన క్రమం నడుస్తుండాలి. వీటిలో 70 వాల్యూముల వాఙ్మయం, యుగ సాహిత్యం అంతా ఉంచాలి. అందరూ సభ్యులై ఈ సాహిత్యాన్ని తీసుకుపోయి చదివి తిరిగి ఇస్తూ ఉండాలి. ఇక్కడకు వచ్చి కూడా చదువుకుంటూ ఉండవచ్చు.

11. బుక్ హాంగర్ ప్రణాళిక

యుగ సాహిత్యాన్ని ప్రదర్శన చేసే అత్యంత ఉపయోగ కరమైన మాధ్యము బుక్ హాంగర్. పారదర్శకమైన గట్టి పాలిథీన్ షీటుతో తయారు చేయబడిన ఈ హాంగర్లను రెండు ఆకారాలలో తయారు చేయవచ్చు. పాకెటో బుక్స్ కోసం ఒక దాన్లో 28 పుస్తకాలు, పెద్ద పుస్తకాలు 15 ప్రదర్శించటానికి మరొకదాన్ని తయారు చేయాలి. ఈ హాంగర్లు అన్ని ప్రజ్ఞా మండలులు, యువ మండలుల సభ్యులందరూ ఈ సాహిత్యంతో కూడి ఉన్న హాంగర్లను వ్రేలాడ దీయవచ్చు. క్రియా శీలురైన కార్యకర్తలకు అటువంటి హాంగర్లు తమ వంక నుండి, తమ క్షేత్రాలలో ఉన్న మెడికల్ స్టోర్సు, ధార్మిక స్థానాలు, జనరల్ స్టోర్సు, హెయిర్ డ్రెసర్స్, స్టేషనర్స్, రెస్టారెంట్స్ మొదలైన స్థానాలలో వ్రేలాడదీయవచ్చు. ఆ యజమానులు ఈ పుస్తకాలను విక్రయించినందుకు తగినంత కమిషన్ ఇస్తూ ఉండవచ్చు. తగినంత సాహిత్యాన్ని అందజేస్తూ ఉండాలి. సాహిత్య ప్రచార వాహనాలకు కూడా ఈ హాంగర్లు తగిలిస్తే పుస్తక ప్రదర్శన ఎక్కువగా జరుగుతుంది.

12. పత్రికా విస్తరణ ప్రణాళిక

పరమ పూజ్య గురుదేవుల ప్రాణ చేతనా సంవాహిక అయిన పత్రికల ద్వారా వ్యక్తి నిర్మాణ ప్రక్రియను వేగ వంతం చేసింది. లక్షలాది మంది జీవితాలను వారి ఆలోచనా శైలినీ మార్చింది. అందువల్ల ఈ సంజీవనిని ఇంటింటికీ శ్రేష్ఠమైన ఆలోచనల రూపంలో చేర్చాలి.

అఖండ జ్యోతి మాస పత్రిక జ్ఞాన ప్రధానమైనది. యుగ నిర్మాణ యోజన మాస పత్రిక కర్మ ప్రధానం. ప్రజ్ఞా అభియాన్ పక్ష పత్రిక సమాచార ప్రధానం. అఖండ జ్యోతి కృష్ణ భగవానుడు యుగ నిర్మాణ యోజన అర్జునుడు ప్రజ్ఞా

అభియాన్ సంజయుడు ఈ మూడు పత్రికలూ ఒక దాని కొకటి పూరకాలు ఈ మూడింటి త్రివేణీ సంగమం జ్ఞాన కర్మ ప్రచార మాధ్యమంతో యుగ నిర్మాణ ఉద్యమాన్ని సాఫల్యత దిశలో ముందుకు నడిపించే సామర్థ్యం గలవి. పరిజనులందరూ ఈ పత్రికలను తాము చదివి ఇతరుల చేత చదివించాలి. వీటి సభ్యత్వ సంఖ్యను పదింతలుగా పెంచాలి. ఒక్కడే మూడింటినీ కొనలేకపోతే ముగ్గురు కలిసి పంచుకోవచ్చు. ఈ పత్రికలు వేరు వేరు పేర్లతో గుజరాతీ, మరాఠీ, ఇంగ్లీష్, హిందీ, తెలుగు, ఒరియా, తమిళం మొదలైన అనేక ప్రాంతీయ భాషలలో ప్రచురింపబడుతున్నాయి. వీటిలో ఆధ్యాత్మిక చేతనకు ధ్రువ కేంద్రమైన హిమాలయాలనుండి వచ్చే ఋషి చేతన రూపంలో అందరి వద్దకు వస్తున్నది. దీనికి వీలైనంత ఎక్కువమంది చందాదారులను చేర్పించాలి. అది అనివార్యమైన కర్తవ్యం.

ఈ రోజే నిర్ణయించుకోవాలి

అధిక ధన రాశిని ఖర్చు చేసి వివిధ సంఘాలు భవ్యమైన ఉత్సవాలను, సమారోహాలను ఏర్పాటు చేస్తున్నాయి. మన ఉద్దేశ్యం భవ్యత, ఐశ్వర్య ప్రదర్శనా కాదు. యుగ పరివర్తనకు మూలభూతమైన ఆధారం విచార పరివర్తన. దీనిని మన పూజ్య గురుదేవులు తమ జీవితంలోనే అవలంబించి చూపారు. **వారు జీవితమంతా ఒక సమిధ రూపంలో జ్వలించారు. ఒక నిజమైన బ్రాహ్మణుడు తపస్వి మహర్షి ఎలా ఉండాలో మనం ఆయన వద్ద నేర్చుకున్నాం. అందరికీ దానిని కాంతి పుంజాగా చూపించాలి. పిడికెడు అంశదానం లక్షలాది మంది సమయదానంతో ఈ మిషన్ నడుస్తున్నది. వారి త్యాగానికి, సమర్పణకూ కృతజ్ఞులం. అటువంటి స్థితిలో శతాబ్ది వర్షాన్ని పూజ్యవరుల గరిమకు అనుగుణంగా జరపాలని మనందరి కోరిక.**

ఇప్పుడు మనం ఉపయుక్తమైన కార్యక్రమంలో తనువు, మనస్సు, ధనములతో సహకారాన్నందిస్తూ యుద్ధం స్థాయిలో కలసి పని చేయాలి. శతాబ్దీ వర్షశుభవేళ మన శ్రద్ధాంజలి ఎలా ఉండాలి. అనే దానిని వెలకట్టటం ఇప్పుడే చేయాలి. ప్రశాంతంగా కూర్చుని భజన చేసే సమయం కాదు. సమాజ దేవత దేశ దేవత ఆరాధన కోసం అందరూ నడుము కట్టవలసిన సమయం ఆసన్నమయింది. లాభ నష్టాలను నెమరువేసుకనే సమయం ఇదికాదు. ఇప్పుడు శూర వీరుల వలె అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని యుద్ధరంగంలోనికి దూకితేనే ఎవరి వర్చస్సునకైనా సార్థకత లభిస్తుంది. ఎవరి కోసం ఎదురు చూడనవసరంలేదు. ఎవరు దూర దృష్టి కలిగిన వారో ఎవరు వ్యామోహ చక్రవ్యూహంలో చిక్కుకుని ఉన్నారో అది మన కనవసరం. ఈ సమయం ప్రాణవంతులైన వారి ఉపాహోరు కోసం తహ తహ లాడుతున్నది. తలకాయ తిప్పుతూ చేతులు ముడుస్తూ, ఏడ్చి మొత్తుకునే వారిని వారి ఖర్మకు వదలి వేద్దాం. మనం మాత్రం ఆ ఇద్దరిలో ఏ వర్గంలో చేరేదీ నిర్ణయించుకోవాలి. ఇక ఎటువంటి ఆలస్యం చేయవద్దు.

యుగనిర్మాణ సత్సంకల్పాలు

పూజ, జపం ముగించిన తర్వాత వీటిని నిత్యమూ చదువుతూ ఉండాలి.

1. ఈశ్వరుని సర్వవ్యాపకునిగాను, న్యాయనిర్ణేతగానూ, మేము అంగీకరించి, ఆయన ఆజ్ఞలను మా జీవితంలో తీర్చిదిద్దుకుంటాము.
2. శరీరాన్ని దైవమందిరంగా భావించి, ఆత్మ సంయమనం, నియమపాలన ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకుంటాము.
3. మనస్సును దురాలోచనలు, దుర్వ్యసనాల నుండి రక్షించుకొనుటకై స్వాధ్యాయ సత్సంగాలను ఏర్పాటు చేసుకుంటాము.
4. ఇంద్రియ సంయమం, అర్థ సంయమం, సమయ సంయమం మరియు ఆలోచనా సంయమాలను నిరంతరమూ అభ్యసిస్తుంటాము.
5. మమ్ము మేము సమాజం యొక్క అభిన్నఅంగాలుగా గుర్తుంచుకొని, అందరి హితములోను మా హితాన్ని చూసుకుంటాము.
6. విధులను నిర్వర్తిస్తాము. చేయకూడని పనులు చేయము. పౌరబాధ్యతలను పాటిస్తాము.
7. వివేకము, నిజాయితీ, బాధ్యత, పరాక్రమం జీవితంలో అవిచ్ఛిన్నమైన ఒక అంగంగా గుర్తిస్తాము.
8. నలుదిక్కులా మధురమైన, స్వచ్ఛమైన, నిరాడంబరమైన, సహృదయ వాతావరణాన్ని నిర్మిస్తాము.
9. అవినీతితో పొందిన సాఫల్యం కంటే, నీతితో పొందిన ఓటమినే శిరసా వహిస్తాము.

10. వ్యక్తి విలువకు గీటురాయి వ్యక్తి సాఫల్యము, యోగ్యత, అంతస్థులు గాక అతని సద్భావనలు, సత్కర్మలని గుర్తిస్తాము.
11. ఇతరులు మా యెడల ఏవిధంగా ప్రవర్తించాలని కోరుకుంటామో, మేము ఇతరుల యెడ ఆవిధంగానే ప్రవర్తిస్తాము.
12. స్త్రీ పురుషులం పరస్పరం పవిత్ర దృష్టిని కలిగి ఉంటాము.
13. ప్రపంచంలో సత్ప్రవృత్తుల పుణ్య ప్రచారానికై మా సమయం, పలుకుబడి, జ్ఞానం, పురుషార్థం, సంపత్తిలో కొంతభాగాన్ని నియమిత ప్రకారం వినియోగిస్తుంటాము.
14. సాంప్రదాయాల కంటే వివేకానికి ప్రాముఖ్యతనిస్తాము.
15. సజ్జనులను సంఘటితపరుచుటలో, అవినీతియెడల కాఠిన్యత కలిగి ఉండుటలో, సృజనాత్మక కార్యకలాపాలలో పూర్తి ఆసక్తిని కలిగి ఉంటాము.
16. దేశ ఐకమత్యము, సమానతల యెడల శ్రద్ధ చూపుతాము. జాతి, లింగ, భాష, ప్రాంత, సాంప్రదాయాల కారణంగా, పరస్పరం ఎలాంటి భేదభావాన్ని కలిగి ఉండము.
17. మానవుడు తన భాగ్యానికి తానే నిర్మాత. ఈ విశ్వాసం ఆధారంగా మేము ఉత్కృష్టులమై, ఇతరులను శ్రేష్ఠులుగా చేస్తే, యుగం తప్పక మారుతుందని మా విశ్వాసం.
18. మేము మారుతాం–యుగం మారుతుంది. మేము చక్కబడతాం–యుగం చక్కబడుతుంది. ఈ తథ్యముపై సంపూర్ణ విశ్వాసము ఉన్నది.